1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం | ఫిబ్రవరి 20, 2025 | www.navatelangana.com

ఏఎస్ఐ వెంకటేశ్వర్లుకు సన్మానం



నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఎస్ఐగా పదోన్నతి పొందిన పాక వెంకటేశ్వర్లుకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బూడిద మల్లికార్జున్ యాదవ్ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కల శ్రీను యాదవ్, కొమ్ము మలేష్ యాదవ్, జక్కరి శ్రీశైలం, దోటి రమేష్, జక్కల యాదయ్య , జక్కల పరమేష్, జక్కల శంకర్ తదితరులు ఉన్నారు.

మంత్రి కోమటిరెడ్డికి ఘన స్వాగతం

నవతెలంగాణ-నకిరేకల్



సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి గ్రామంలో జరుగుతున్న లింగమంతుల స్వామి జాతరకు వెళ్తున్న ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలకు బుధవారం నకిరేకల్ పట్టణంలోని బైపాస్ వద్ద నకిరేకల్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి ఘనస్వాగతం పలికారు. వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పోషకాహారంతోనే.. బాలికలకు ఆరోగ్యం

- అవగాహనా సదస్సులో కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



పోషకాహారంతోనే బాలికలు ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా, కిశోర బాలికలకు రుతుక్రమం పై అవగాహనా సదస్సును బుధవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆహార నియమాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సమస్యలప్పుడు ఎంచుకున్న లక్ష్యాలకు ఆటంకం కలిగించకుండా ఉండాలంటే ,తగిన పౌష్టికాహారం ను తీసుకోవాలని చెప్పారు. జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ బాలికలకు సమాజంలో సమస్యలు ఎదురైనప్పుడు, ధైర్యం గా ఎదుర్కోవాలని కోరారు. ఒక లక్ష్యం ను ఏర్పాటు చేసుకోవాలని, భవిష్యత్తు ను బంగారు బాటలు వేసుకోవలన్నారు. గుడ్ యూనివర్స్ ఎన్ జీ ఓ స్ నుంచి తబసుమ్ బాలికలకు రీ యూసబుల్ ప్యాడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మమత, సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

రానున్న వేసవిలో మండలంలో మంచి నీటి ఎద్దడి లేకుండా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో తాగునీటి ఎద్దడి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 46 గ్రామపంచాయతీలు 54 ఆవాస గ్రామాలు ఉన్నాయని తెలిపారు 18,124 ఇండ్లు ఉన్నాయని 68,379 మంది జనాభా ఉన్నారని ప్రతి ఒక్కరికి రోజుకు 100 లీటర్ల నీరు అవసరం ఉందని దీనికి 68 లక్షల 36,900 లీటర్లు నీరు అవసరం ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇంటింటికి నల్ల కలెక్షన్ బిగించామని ప్రతిరోజు నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరిచి ప్రతిరోజు నీరు అందేలా చూడాలన్నారు. అవసరమైన గ్రామాలలో అద్దె బోర్లను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్బి కోఆర్డినేటర్ హారత, తాసిల్దార్ హరిబాబు ఎంపీడీవో శేషగిరి శర్మ డిప్యూటీ డీఎంహెచ్ గీత వాణి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక, వేములపల్లి పీహెచ్సీ డాక్టర్ సుచరిత ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సఖి లీగల్ కౌన్సిలర్ గీత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి ... 30 శాతం నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు
- జిల్లా మహాసభలు ప్రారంభం



నవతెలంగాణ-క్లాక్‌టవర్

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా 45వ మహాసభలు బుధవారం జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సీఐ కమ్యూనిటీ హాల్ సీతారాం ఏచూరి నగర్‌లో ప్రారంభమయ్యాయి. ఈ మహాసభకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగానికి సరిపోయే నిధులు కేటాయించకపోవడంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 8 నెలల నుండి మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల కలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, రీయింబర్స్ మెంట్ విడుదల చేయలన్నా ,పెరిగిన ధరలకనుగుణంగా మధ్యహ్నం భోజనం బిల్లులు పెంచాలన్నా అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు సొంతభవనాలు నిర్మించాలన్నా బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ,మెస్ కాస్మోటిక్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ,తదితరల సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్యాగాల గడ్డపై 45వ జిల్లా మహాసభలు చారిత్రాత్మ భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదం కోసం విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, సలీం, సత్తయ్య, మల్లం మహేష్ ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ,ఖమ్మంపాటి శంకర్, కుర్ర సైదా నాయక్,రమావత్ ,కుంచం కావ్యలక్ష్మణ్ ,కోరె రమేష్, బుడిగ వేంకటేష్ ,ముస్కు రవిందర్ స్పందన, సిరి, జగన్ వీరన్న,సంపత్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంఏ.సైఫ్,మారుపాక కిరణ్ జగదీష్ , మహాత్మా గాంధీ యూనివర్సిటీ నాయకులు రవి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బీసీ గురుకుల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్

రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి దేవరాజ్ ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. ఈనెల 18న హాలియా మండలం ఇబ్రహీంపేట వద్ద నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో దేవరాజ్ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. ఈనెల 20, 21, 22 తేదీలలో వికారాబాద్ లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ ప్రిన్సిపాల్ మాధవి లత ,ఏటిపి గాయత్రి, పీడి జ్యోతి, అరుణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



నాయకుని తండాలో... రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని కృష్ణపట్టే నాయకుని తండాలో బుధవారం ముత్యాలమ్మ జాతర సందర్భంగా గ్రామస్తులు కమిటీ సభ్యులు అట్టహాసంగా రెండు తెలుగు రాష్ట్రలస్థాయి ఎడ్ల పందాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు మేరావత్ ముని నాయక్ మాట్లాడుతూ ఎడ్ల పందాలకు నల్గొండ, సూర్యాపేట, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి 8 జతల ఎడ్లు పందాలలో పాల్గొన్నాయని తెలిపారు.ఈ పందాలలో మొదటి బహుమతి రూ.30వేలు దాతలు నాయకుని తండా ప్రభుత్వ ఉద్యోగులు,రెండవ బహుమతి రూ.25 వేలు దాతలు మేరావత్ బిచ్చలు, మేరావత్ మోతీలాలు, మూడవ బహుమతి రూ.20వేలు దాత యువజన కాంగ్రెస్ నాయకులు మేరావత్ మునినాయక్, నాలుగవ బహుమతి రూ.10వేలు దాతలు గ్రామ ఉద్యోగులు, ఐదవ బహుమతి రూ. 5వేలు మేరావత్ బిచ్చాలు, మోతీలాలు సహకరించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రభుదాస్, బాల, బానుచందర్, బాను నాగేందర్, హరి, రమేష్, నరసింహ, రమేష్, బాలు, రంగాప్రభ, కుర్రలాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండశ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకుఇచ్చిన ప్రతి హామీని వెంటనేఅమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. బుధవారం చండూరు గట్టుప్పల మండలంలో తేరాట్ పల్లి గ్రామంలో ప్రజాసంఘాల సభ్యత నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు మిర్చి రైతులకు మద్ద ధర కల్పించాలన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చెల్లించాలని, ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని ప్రతి పేదవానికి, ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు, ఇండ్లునిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామకమిటీలో అన్ని రాజకీయ పార్టీల ను అనుమతించాలని, సంక్షేమ పథకాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామాలలో పారదర్శకంగా అర్హులైన పేదలని గుర్తించాలనిఆయన కోరారు. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ , రైతు భరోసా రాక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో శ్రీను, మారయ్య, అచ్చని బీరప్ప, జోగు మల్లయ్య, వావిళ్ళ నరసింహ, మల్లిగా శ్రీశైలం, బండ నరేందర్, గిరి వెంకటేశం, పగిల శ్రీశైలం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీకి అధిక నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి రూ.2లక్షలా 50 వేల కోట్ల నిధులను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కోల్మంతల్‌పహాడ్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రాంతానికి వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీకి కేవలం రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. కూలీలకు రోజువారి వేతనం రూ.600 అందజేయాలని, 200 రోజుల పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. కూలీలు పనిచేస్తున్నటువంటి ప్రదేశంలో ఫోన్ ఫొటో అప్లోడ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల నాయకులు ఏ.వెంకటయ్య ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంలో రూ. 2 లక్షలు చోరీ


చోరీచేసి పారిపోతున్న వ్యక్తులు

నవతెలంగాణ-హాలియా

ద్విచక్రవాహనం కవర్ నుండి రూ.2లక్షలు చోరీ జరిగిన సంఘటన బుధవారం పట్టణకేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు నుండి పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామానికి చెందిన కొండలు రూ.2 లక్షలు డ్రా చేసుకొని తన బైకు ముందు కవర్లో పెట్టుకున్నాడు. దేవరకొండ రోడ్డులోని వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్ వద్దకు వెళ్లి వచ్చేసరికి గుర్తుతెలియని వ్యక్తులు బ్లాక్, రెడ్ కలర్ పల్సర్ బైకు పైన వచ్చి రూ.2లక్షలు దొంగతనం చేసుకొని సాగర్ వైపు పారిపోయినారు. కొండలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపారు.

సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్



నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమానికి పూర్తిగా విస్మరించిందని, అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్ పున సమీక్షించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తమకు అనుకూలంగా ఉన్న మద్దతు ఇచ్చిన బీహార్ ఆంధ్రప్రదేశ రాష్ట్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. తెలంగాణకు తీరని అన్యాయం చేశారని బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పాదూరి శశిధర్ రెడ్డి,వినోద్ నాయక్, రొండి శ్రీను, అయూబ్, నాయకులు రాంరెడ్డి, కోటిరెడ్డి, దేశిరం నాయక్, ఊర్మిల, దయనంద్,కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మట్టా రెడ్డి, రామారావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల బడ్జెట్ కాదిది పెద్దల బడ్జెట్

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల



నకిరేకల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ కాదని పెద్దల బడ్జెట్ అనీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల విమర్శించారు. బుధవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్లో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిదో సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదిగా ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో రూ.47 వేల కోట్ల విలువ చేసే వాటాలను ప్రయివేటు కార్పొరేట్ శక్తులకు విక్రయించడానికి కేంద్రం నిర్ణయించడం దారుణమన్నారు. పేదరికం నిర్మూలించడమే లక్ష్యమంటూ పేర్కొంటున్న ప్రభుత్వం బడ్జెట్లో పేదలను విస్మరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యుత్ సంస్థలతో వ్యవసాయ రంగం పారిశ్రామిక రంగం కుదేలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, ఒంటిపాక వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి, ఒంటెపాక కృష్ణ, నాయకులు గింజల లక్ష్మి, పాలడుగు పరమేష్, గురుజ స్వరూప, ఆదిమల్ల సుధీర్, ఒంటెపాక జమదగ్ని, ఆదిమల్ల ప్రవీణ్, అశోక్ పాల్గొన్నారు.

ఉచిత శిబిరాలతో వైద్య సేవలు అందించడం అభినందనీయం

నవతెలంగాణ-నకిరేకల్



పేదలకు ఉచిత వైద్య శిబిరాలతో సేవలందించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే చైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చైద రవీందర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక వెంకటరమణ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ రౌతు వీరబ్రహ్మం కుమార్తె డాక్టర్ శిరీష రౌతు ఆధ్వర్యంలో హైదరాబాద్ మలక్ పేట యశోదహాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వీరబ్రహ్మం నాలుగు దశాబ్దాలుగా నకిరేకల్ పట్టణంలో వైద్యశాలను ఏర్పాటు చేసి తక్కువ ఫీజులతో సేవలు అందిస్తున్నారన్నారు. అంతకుముందు నకిరేకల్ సీఐ రాజశేఖర్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ, గైనకాలజీ, షుగర్, బీపీలకు సంబంధించి సుమారు 160 మందికి ఉచిత పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ డాక్టర్ శ్వేత, జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, గైనకాలజీ డాక్టర్ లోకేశ్వరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి. ప్రకాష్ రావు, లయన్స్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నెమరుగోముల రామ్మోహనరావు కార్యదర్శి లయన్ యాదగిరి రెడ్డి జిల్లా బాధ్యులు లయన్ సూర్యకుమార్, ఎర్ర శంభు లింగారెడ్డి, కోటగిరి ఎల్లయ్య, సెంటినియల్ క్లబ్ అధ్యక్షులు సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకపఠనంతో విజ్ఞానం



నవతెలంగాణ-క్లాక్‌టవర్

పుస్తక పఠనంతో విద్యార్థులలో విజ్ఞానం వికసిస్తుందని మండల విద్యాధికారి వల్లపట్ల పద్మ అన్నారు. బుధవారం కనగల్లు మండలంలోని దోరేపల్లి, రేగెట్ట, కురంపల్లి ఉన్నత పాఠశాలల గ్రంథాలయాలకు రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రాసిన వివిధ కథల పుస్తకాలను అందజేయడం అభినందనీయమని తెలిపారు. మొలకలు, బంతిపూలు, బహుమతి, నల్లగొండ జిల్లా బడి పిల్లల కథలు, మాలిమి, డమరుకం వంటి అనేక పుస్తకాలలో ఎంతో విలువైన సమాచారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర గుప్తా, మురళి, శ్రీనివాసరెడ్డి, సునీతారాణి అరుణ, కిరణ్, మోహన్, కురంపల్లి ప్రధానోపాధ్యాయులు శేఖర్, బండారు శ్రీనివాస్, పద్మావతి, నరేందర్‌రెడ్డి, రచయిత కోమటిరెడ్డిబుచ్చిరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో..
పరీక్ష సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-చిలుకూరు

ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడులు పెన్నులు పంపిణీ చేయడం అభినందగ్గ విషయమని ఎంఈఓ గురవయ్య అన్నారు. బుధవారం మండలంలోని బేతవోలు గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పేద విద్యార్థులకు ప్యాడులు పెన్నులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ యూత్ ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజులలో మరెన్నో సేవలు అందించాలని ఆయన కొనియాడారు చత్రపతి శివాజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని యూత్ సభ్యులకు సూచించారు గ్రామంలో యూత్ విద్యార్థినీ విద్యార్థులను మంచి మార్గం వైపు నడిపించేందుకు కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గంగ దేవమ్మ దేవాలయానికి మార్బుల్స్ బహూకరణ



నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామ శివారులో గల మూసి వాగు వెంట ఉన్న ముదిరాజ్ సంఘం శ్రీగంగా దేవమ్మ దేవాలయంలో గుడి మొత్తం మార్బుల్స్ బండల వేయించడానికి గ్రామానికి చెందిన గుడిపల్లి మధుకర్ రెడ్డి రూ.1.20 లక్షలు గుడి నిర్మాణానికి అందజేశారు. ఈ సందర్భంగా గుడిపల్లి మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లు, తాటిపాముల జలంధర్, కిరణ్, కుమార్, ముదిరాజ్ సంఘం నాయకులు మామిడి వెంకన్న, గీస భద్రయ్య, గీస బిక్షం, గోనెల జానయ్య, సంకట బోయిన వెంకన్న, చింతల సైదులు, గోనెల నరేష్ ,గీస నాగరాజు, చింతల నరేష్, చింతల సైదులు, బండారి సైదులు, గీస బద్రి, సోమయ్య, మల్సూర్, రాజు, రమేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

వరి.. చేతికందేనా ?



ఆగి పోస్తున్న బోర్లు..

- ఎండుతున్న చివరి పొలాలు
- కాలువపై అక్రమంగా మోటార్ల ఏర్పాటు
- మోటార్ల తొలగింపులో అధికారులు విఫలం
- ఆందోళనలో మండల రైతులు
- కాలువల్లో నీటి సమర్థ్యాన్ని పెంచాలని వేడుకోలు

నవతెలంగాణ-నూతనకల్

నీళ్లు, నిధులు, నియామకాల ఎజెండాతో పోరాడి సాధించుకున్న తెలంగాణలో రైతులకు వరిసాగు చేయడానికి నీళ్లు అందక వరి పొలాలు ఎండిపోయే దుస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా వస్తున్నా నీటి విషయంలో కూడా తారతమ్యాలు కనిపిస్తున్నాయి. తిరుమలగిరి మండలం జలాల్‌పురం నుండి 69,70,71 డీబీఎం మెయిన్ కాలువల ద్వారా నీరు పారుతుంది. ఇందులో 69వ డీబీఎం తుంగతుర్తి, మద్దిరాల నూతనకల్ మండలాలకు నీరు చేరాలి. ఇది కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నా. ఈ ప్రాంతానికి మీరు చేరటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ 71 డీబీఎం ద్వారా సూర్యాపేట నియోజకవర్గంలోని 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న చివరి మండలాకు నీరు అందింది. ఇటు



ఎండిపోయిన కాల్వ..

మహబూబాబాద్ జిల్లాలో దంతాలపెల్లి వరకు పూర్తిస్థాయిలో నీరు అందుతోంది. అతి సమీపంలో ఉన్న నూతనకల్ మండలానికి కేవలం మూడు నాలుగు గ్రామాలకు మాత్రమే నీరు అందుతుందని మిగిలిన 14 గ్రామాలకు ఈ సీజన్లోనే నీళ్లు అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ పాలనలో రెండు పంటల చివరి వరకు నిరంధించింది ప్రభుత్వం కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోఎస్ ఆర్ఎస్పీ కాలువల ద్వారా ఏ ఒక్క వారం రోజులు కూడా పూర్తిస్థాయిలో నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో నీటి సామర్థ్యాన్ని పెంచి విడుదల చేయడంతో పొలాలకి నీళ్లు రాక పంట చేతికి అందే సమయంలో పూర్తిగా ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి పూర్తిగా పెట్టి పంట చేతికొచ్చే సమయంలో వరి పొలాలు ఎండిపోవడంతో తీవ్ర నష్టానికి గురవుతున్నామని తెలిపారు.

కాలువలపై అక్రమంగా నడుస్తున్న మోటార్లు..

అధికారుల పర్యవేక్షణ లోపంగా చెరువులకు కుంటలకు రావాల్సిన నీళ్లను మధ్యలోనే కొంత మంది రైతులు మామిడి, నిమ్మ తోటలకు భారీ ఎత్తున కాలువలకు గండ్లు పెట్టడంతో, మోటార్ సహాయంతో పారించుకుంటున్నారు. చిన్న, సన్నకారు రైతులకు నీళ్లు అందక నష్టపోతున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి కాలువలపై నడుస్తున్న మోటార్లను పూర్తిగా తొలగించి నీటి సామర్థ్యాన్ని పెంచి కుంటలు, చెరువులు నింపాలని కోరుతున్నారు. కాలువలపై పర్యవేక్షించే లస్కర్లను ప్రభుత్వం వెంటనే నియమించి చివరి గ్రామాల వరకు నీరు అందే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నీటీ సామర్థ్యాన్ని పెంచాలి : తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కూసు సైదులు

నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎస్సారెస్పీ జలాల విడుదల సామర్థ్యాన్ని భారీగా పెంచి మండల పరిధిలోని అన్ని గ్రామాల చెరువులను, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. వరి సాగు విస్తీర్ణం భారీగా పెరగడంతో నిరంతర విద్యుత్తుతో బోరు మోటర్లు నడుస్తూ భూగర్భ జలాలు బాగా అడుగంటాయని చెరువులు, కుంటలు నింపడంతో భూగర్భ జలాల సామర్థ్యం పెరుగుతుందని గుర్తు చేశారు. గత పాలనా కాలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక కృషితో సాగు చివరి వరకు నిరంధించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అధికారుల సమన్వయంతో నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఉపాధి పనుల్లో కాలువల పూడికలు తీయించాలి: వ్యకాస మండల నాయకులు వెంకటముత్యం

ఉపాధి హామీలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్సారెస్పీ ఉప కాలువలు ప్రధాన కాలువలు పూడికలను కంప చెట్లను తొలగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పులసరి వెంకటముత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూడికతీయడం వలన ఎస్సారెస్పీ నీటి విడుదల చేయగానే వెంటనే చెరువులోకి రావడానికి అనుకూలంగా ఉంటుందని అదేవిధంగా కూలీలకు ఉపాధి కల్పించినట్లు కూడా ఉంటుందని, ఇట్టి విషయాన్ని గుర్తించి ఉపాధిహామీ సిబ్బంది కాలువలలో పని చేయించాలని కోరారు.

పూర్తిస్థాయిలో నీటిని అందించేందుకు ప్రయత్నం: ఎస్ఆర్ఎస్పి డీఈ హరికృష్ణ

కాలువలపై అక్రమంగా మోటార్లను నడిపిస్తున్న రైతులు స్వచ్ఛందంగా మోటార్లను తొలగించి చెరువులు కుంటలుకు నీరు అందే విధంగా సహకరించాలని సూచించారు. మోటార్లను తొలగించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జలాల్ పురం వద్ద గేటును పూర్తిగా తెరిచి 69 డిబిఎం కాల్వకు నీటి సామర్థ్యాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నీరు చేరే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరించడం కోసం కృషి చేస్తామని వారు అన్నారు. వారబంది నీళ్లు వస్తాయన్న రైతులు అవగాహన లోపంతో వరి పంటలు వేశారని ఇప్పుడు వారంతా రావడంతో తమ పొలాలను ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కృషి చేస్తామని అన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు

- అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న మూడు నెలల్లో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి సమస్యలు రాకుండా పక్కా ప్రణాళికతో నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఇమామ్‌పేటలోని మిషన్ భగీరద నీటిశుద్ధి 95 ఎంఎల్‌డి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులకు దిశ నిర్దేశించారు. నీటి శుద్ధి కేంద్రం పరిధిలోని సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీలతో పాటు మండలాలైన చిలుకూరు కింద 19 గ్రామాలు, కోదాడ కింద 24 గ్రామాలు, అనంతగిరి కింద 24 గ్రామాలు, మునగాల కింద 32 గ్రామాలు, నడిగూడెం కింద 17 గ్రామాలు, పెన్ పహాడ్ కింద 52 గ్రామాలు అదేవిదంగా సూర్యాపేట పరిధిలోని 15 గ్రామీణ ఆవాసాలు, 4 విలీన ఆవాసాలకు మిషన్ భగీరథ నుండి త్రాగు నీటి సరఫరా వేసవిలో నిరంతరం జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి గ్రిడ్, ఈ ఈ శ్రీనివాస్ రావు ఇంట్రా, డిపిఓ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మిషిన్ భగీరథ డి ఈ రాజేందర్ పాండు పాల్గొన్నారు.

యస్ఈ సర్కిల్ విద్యుత్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ..

పట్టణంలోని యస్ఈ విద్యుత్ సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం కలెక్టర్ తేజస్ నంద్ లాల్‌పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో ప్రతిరోజు ఎంత విద్యుత్ వినియోగిస్తున్నారు, ఎంత లోడ్ వాడుతున్నారని ఆయన అధికారు లను అడిగి తెలుసు కున్నారు. జిల్లాలో 33/11 కేవి సబ్ స్టేషన్లు 97,132/33 కేవి సబ్ స్టేషన్లు 9,220/ 132 కేవి సబ్ స్టేషన్ 1,400 /220 కేవి సబ్ స్టేషన్-1ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్‌కి వివరించారు. వచ్చే వేసవి దృష్ట్యా వ్యవసాయ రంగానికి,నిర్మాణ, గృహ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం జరగాకుండా సరఫరా చేసేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో యస్ఈ బి ఫ్రాంక్లిన్, డిఈ టెక్నికల్ దాలి నాయుడు, ఎడిఈ కమర్షియల్ పి అశోక్ పాల్గొన్నారు.



అల్ట్రా బైట్ సిమెంట్స్ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని రఘునాథపాలెంలోని లలిత సిమెంట్స్ కర్మాగారం నిర్మాణ దశలో నిలిచి పోవడంతో ఇటీవల కర్మాగారాన్ని బ్యాంకర్లు వేలం పాట నిరహించారు. వేలంలో అల్ట్రా బైట్ సిమెంట్స్ వారు లలిత సిమెంట్స్‌ను దక్కించుకున్నారు. ఈ మేరకు సంస్థ చైర్మెన్ నన్నూరి జయరాం, ఎండి దీక్షిత్ బాబులు బుధవారం భూమి పూజనిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్ శ్రీనివాస్, పందిరి పుల్లారెడ్డి, వై. శ్రీనివాస్ రెడ్డి(వై ఎస్ ఆర్) పిఏసిఎస్ చైర్మెన్ జవ్వాజి రామచంద్రయ్య, కాంగ్రెస్ యువనాయకుడు మాఖం నరసింహారావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మాతంగి జోజి, మాజీ ఎంపిటిసి మేడి సామెలు, అమరారపు ప్రవీణ్, జాన్ బాబా, పల్లెగుంత దస్తగిరి, నాయుడు అంజినేయులు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు పాలబిందెల సుభాష్ నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. యువత స్వశక్తితో ఎదగాలని, ఈ వార్డు ప్రజల కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం శుభదాయకమన్నారు. అనంతరం శాలివాహన సంఘం సభ్యులు సుభాష్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు, శాలివాహన సంఘం అధ్యక్షులు యాదగిరి, మరియు, సంఘం కార్యదర్శి, సలహాదారులు పాలబిందెల శ్రీనివాస్, శేఖర్, సతీష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

జిల్లా ఎస్పీ గారైన సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల ప్రకారం, హుజూర్నగర్ సిఐ చరమంద రాజు ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై ముత్తయ్య హుజూర్నగర్ పట్టణంలోని డిబి స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ గురించి, డ్రగ్స్ గురించి, ట్రాఫిక్ రూల్స్ గురించి, రోడ్డు ప్రమాదాల గురించి, దొంగతనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కెవి ప్రసాద్ పాల్గొన్నారు.

'కనకదుర్గమ్మ జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి'



నవతెలంగాణ-చిలుకూరు

కనకదుర్గమ్మ జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోదాడ సీఐ రజిత రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బీదవోలు గ్రామంలో అఖిలపక్ష పార్టీల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ ఈనెల 20, 21, 22 తేదీలలో నిర్వహించే కనకదుర్గమ్మ జాతరను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించుకోవాలని సూచించారు. కోలాటాలు, ఎడ్ల పందాలు, డాన్సులు మొదలైన వాటికి పర్మిషన్ ఇవ్వడం లేదని తెలిపారు. కేవలం అమ్మవారి గుడికి వెళ్లి మొక్కులు తీర్చుకొని రావాలని మూడు రోజులలో జరిగే జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేసేది లేదని తెలిపారు. గ్రామ ప్రజలు అఖిలపక్ష పార్టీల నాయకులు అందరూ నిబంధనలకు విరుద్ధంగా నడుచుకోవద్దన్నారు. జాతరను ప్రశాంత వాతావరణంలో సుభిక్షంగా నిర్వహించుకోవలసిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో చిలుకూరు ఎస్ ఐ సురభి రాంబాబు అన్ని పార్టీల నాయకులు ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కొమ్ము జోహార్‌కు ప్రశంసా పత్రం



నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలో అన్నారం గ్రామానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్ బుధవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "యువక్రాంతి బునియాది"ప్రశంసా పత్రం అందుకున్నాడు. కాంగ్రెస్ శిక్షణా కార్యక్రమం చివరి రోజు ఏఐసీసీ సభ్యుడు,మాజీ ఎంపీ మధు యాష్కీగౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్‌రెడ్డి, ఇంచార్జి సురభి చేతుల మీదుగా హైదరాబాదులో ప్రశంసాపత్రాలు అందుకోవడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని,యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని,సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న,అభివృద్ధి సంక్షేమ పథకాలను,ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.దేశంలో మోడీ శకం ముగిసిందని,ఇక భవిష్యత్ అంతా రాహుల్ గాంధీదేనని అన్నారు.

మాజీ జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట మండల పరిధిలోని రాములతండ గ్రామనికి చెందిన ఉప సర్పంచ్ ధరావత్ బిక్షం నాయక్ తండ్రి ధరావత్ గోప్య గారు(95) కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందారు. ధరావత్ గోప్య పార్థివ దేహానికి మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం నివాళి అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గన్న రెడ్డి, సర్పంచ్ నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు సేవా నాయక్ పాల్గొన్నారు.

వృద్ధులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

వృద్ధులకు కొత్త ఫించన్‌కు మంజూరు చెయ్యాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో పందిరి వీరారెడ్డి అధ్యక్షతన సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యాకుబ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. భూమిలేని పేదలందరికీ ఏడాదికి రూ.12 వేలు అమలు చేయాలన్నారు. కార్మికులందరికీ జాబ్ కార్డులు ఇవ్వాలని రేషన్ కార్డుల విషయంలో ఒక స్పష్టత తీసుకురావాలని యాకుబ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కపొడి వీరస్వామి, జీలకర్ర పెంటయ్య, పందిరి వీరారెడ్డి, నాగవల్లి రాంబాబు, అప్పారావు, కుమ్మజుడ లింగయ్య, పోలేపల్లి లచ్చయ్య, నాగవల్లి గోపి, భారతి, మంగమ్మ హుస్సేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మానవాళి జీవితంలో సైన్స్‌పాత్ర ఎంతో గొప్పది



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ వారోత్సవాలలో భాగంగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర పిలుపుమేరకు హుజూర్ నగర్‌లోని ఎమ్‌డిఆర్ పాఠశాల మరియు శ్రీ చైతన్య పాఠశాలలో జీవపరిణామ సిద్ధాంత ఆవశ్యకతను సూర్యాపేట జిల్లా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు పివి దుర్గాప్రసాద్ విద్యార్థులకు సవివరంగా వివరించారు. జీవం ఎన్నో ఏళ్ల కిందట ఏర్పడిందని అది తదనంతరం పరిణామం చెందుతూ ఈ విధంగా మానవుని రూపంలో మరియు మిగతా జీవులలో కూడా క్రమేపి పరిణామం చెందుతూ ఉన్నత క్రమానికి చేరుకున్నదని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి రంగంలో సైన్స్ యొక్క పాత్ర ఎంతో గొప్పదని దానిని వినియోగించుకొని విద్యార్థులు సైన్స్ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపాల్ రెడ్డి, పి. వెంకటరమణారావు పాల్గొన్నారు.

మిర్చి క్వింటాల్‌కు రూ.25 వేలివ్వాలి

- రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి



నవతెలంగాణ-చింతలపాలెం

మిర్చి క్వింటాల్‌కు రూ.25 వేలు ఇవ్వాలని రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి రైతులకు కింటాకు రూ.25 వేలు ఇవ్వాలని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసి, తహసీల్దార్ సురేందర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. మిర్చి రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు రాక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎకరానికి 90 వేల రూపాయల పైన పెట్టుబడి ప్రతి పంటలు పండిస్తే పంటలు అమ్ముకునే దశలో ధర లేకపోవడంతో రైతులు నాన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో పలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారికి ప్రభుత్వం స్పందించి మృతి చెందిన రైతుకు ఎక్స్ గ్రేసియా 50 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతఏడాది బస్తాకు 160 రూపాయల కిరాయి ఉంటే ఈఏడాది ఒకేసారి కిరాయి 210 పెంచడంతో రైతులు మరింత ఇబ్బందులు గురవుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రైవేటు గోదాము కిరాయి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై తాసిల్దార్ వెంటనే గోదాముల యజమానుల సమావేశపరిచి రైతులతో చర్చించి గోదాం కిరాయిలు తగ్గించాలని వినతి పత్రంలో పేర్కొన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందుల సుందరమలేశ్వర్ రెడ్డి, కార్మిక సంఘం జిల్లా నాయకులు వట్టేపు సైదులు, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు జంగాల పుల్లయ్య, ఎరబోలు గోవిందరెడ్డి, ఎస్కే జానిమీయ, వెంకన్న, మబ్బులు, మంగయ్య, భాస్కర్ రెడ్డి, థామసులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాగునీటి కోసం రైతుల ధర్నా



నవతెలంగాణ-నూతనకల్

యాసంగి పంట పొలాలను కాపాడుకోవడం కోసం ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటి సామర్థ్యాన్ని పెంచి చెరువులు కుంటలు నింపాలని స్థానిక ప్రజాప్రతినిధులను సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని మండల రైతులు ఎర్ర పహాడ్ అడ్డరోడ్డు వద్ద దంతాలపల్లి సూర్యాపేట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పక్కనే ఉన్న మద్దిరాల మండలానికి అటు పక్కన ఉన్న ఆత్మకూరు(ఎస్) మండలానికి విపరీతంగా నీళ్లు వెళుతున్నాయని మధ్యలో అతి సమీపాన ఉన్న తమ మండలానికి నీళ్లరాక చెరువులో బావులు అడుగంటిపోయి. భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము సాగు చేసిన పొలంలో సగం వరకు ఎండిపోయి పశువులు మేపుతున్నామని అన్నారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వ పాలన కాలంలో పొలానికి పంట చివరి వరకు నీళ్లను అందించిన అధికారులు ప్రస్తుతం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే స్పందించి అధికారులు నీటి సామర్థ్యాన్ని పెంచి చెరువులు కుంటలు నింపాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు మద్ది సంజీవరెడ్డి మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, జక్కుల రవి సైరెడ్డి వీరారెడ్డి, లింగారెడ్డి అశోకు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా.. నెలవారం







- హాజరైన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేలు
- నేడు జాతర ముగింపు

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతరకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. రెండేండ్లకోసారి జరిగే పెద్దగట్టు జాతర నాలుగవ రోజు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. జ ా త ే ం ముఖ్యంగా ఆదివారం సాయంత్రం సోమవారం మంగళవారం మాత్రమే వైభవంగా జరిగేది... కానీ గత రెండు జాతరల నుంచి ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. పెద్దగట్టు జాతరలో భాగంగా నెలవారం సందర్భంగా గంధదీపం ఎత్తి నెలివరం జరిపించారు. పాలు పొంగించి శ్రీ లింగమంతుల స్వామి చౌడమ్మ దేవరపెట్టే పోతరాజులకు నైవేద్యం పెట్టి ఆచారం ప్రకారం ఎంత బోయిన మున్న పూజారులు ఎదురెదురుగా కూర్చుని కంకణాలు కట్టుకొని పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారం రోజున వేసిన చంద్రపట్నంపై వేసిన పసుపు కుంకుమలను ఎత్తి గుట్టపై ఉన్న నాగిని పుట్టపై పోసి పూజలు చేశారు. అనంతరం దేవర పెట్టెను తిరిగి సూర్యాపేట రూరల్ మండలంలోని కేసారం గ్రామం తరలించేందుకు చౌడమ్మ దేవరపెట్టే ముందు రెండు జంతువులను బలిచ్చి అధికారికంగా జాతరను ముగింపు చేశారు. పెద్దగట్టు మకర తోరణాన్ని కుల పెద్దల ఇంట్లో ప్రతిష్ఠించారు.

నేటితో ముగయనున్న జాతర..

పెద్దగట్టు శ్రీ లింగమంతుల చౌడమ్మ జాతర అత్యంత వైభవంగా జరిపించారు. నాలుగు రోజులపాటు భక్తజన సమూహంతో కలకల్లాడిన పెద్దగట్టు నేడు ముగియనుంది.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
గురువారం | ఫిబ్రవరి 20, 2025 | www.navatelangana.com

నూతన వధూవరులకు ఆశీర్వాదం, ఆర్థికసాయం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట బుధవారం మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ పలు వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు.తన సొంత నిధులతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్, మాసాయిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వాకిడి లక్ష్మీనారాయణ, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి యాకుబ్ అలీ, గ్రామ శాఖ మైనార్టీ అధ్యక్షుడు ఎండి బురను, కిసాన్ సెల్ అధ్యక్షుడు గజం లచ్చినర్సు, మండల నాయకుడు గొట్టిపర్తి బాలరాజ్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిటి వెంకటేష్ పాల్గొన్నారు.



ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రారంభం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పట్టణంలోని యాదగిరిపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు కోల వెంకటేష్ నూతనంగా ఏర్పాటుచేసిన ఇండియన్ ఆయిల్‌పెట్రోల్ బంకును బుధవారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్,డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు కోల కావేరి వెంక టేష్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, మిట్ట వెంకటయ్య, పాపట్ల నరహరి, మేడబోయిన కాటంరాజు పాల్గొన్నారు.





మంచుతో మామిడి పంటకు నష్టమే

నవతెలంగాణ-రామన్నపేట

ప్రకృతిలో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. భూమి ఉష్ణోగ్రత ఏ ఏడుకు ఆ ఏడు పెరిగిపోతుంది.అన్ని కాలంలోనూ సూర్యుడైన తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఎండాకాలంలో ఆయన గురించి మాట్లాడుకోవడానికి మానవులే కాదు జీవకోటి అంతా భయకంపితులయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని సందర్భాలలో రాత్రి వేళల్లో చలి పెట్టడం మధ్యాహ్నం వెల్లుల్లి అదే స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉండడం... వానలు కొట్టడం అదే స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉండడం... అకాల వర్షాలు, వరదలు, ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు రావడం చోటుచేసుకుంటున్నాయి. నాలుగైదు రోజులుగా విపరీతమైన మంచు కురుస్తుండడంతో మనిషికి మనిషి కనిపించని పరిస్థితిలో నెలకొన్నాయి. ఈ మంచుతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయి. విపరీతంగా పిలిస్తే మంచి వల్ల పంటల దిగుబడికి నష్టం తప్పడం లేదు. ఏపుగా వచ్చిన మామిడి పూత, చిన్నచిన్న పిందెలు నెలరాలుతుండడంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

వైభవంగా మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సువర్ణ దివ్య విమాన రాజగోపురం మహా కుంభ అభిషేక సంప్రోక్షణ మహోత్సవాలు బుధవారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీశ్రీశ్రీ శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య ,శ్రీమద్ వేద మార్గ ప్రతిష్టాపన ఆచార్య ,శ్రీశ్రీశ్రీ వనమామలై మఠం 31 వ మధురకవి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలు



నిర్వహిస్తున్నారు.మొదటి రోజు ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిత్యారాధన అనంతరం కుంభాభిషేక సంప్రోక్షణ ఉత్సవాల్లో భాగంగా ఉదయం 7:45 నుండి భగవత్ అనుజ్ఞ స్వస్తి వచనము,విశ్వక్సేనారాధన ,పుణ్య హవనము ,రక్షాబంధనము ,రుత్విక్ వరణం,మత్స్య గ్రహణం,పర్యాగ్నికరణం,తిరువీధి సేవ, యాగశాల ప్రవేశం,అఖండ దీపారాధన,కురార్పణ ద్వార తోరణ ధ్వజ కుంభారాధన,అగ్ని ప్రతిష్ఠ నిత్య హోమాలు,మూల మంత్రమూర్తి మంత్ర హవనాలు,నిత్య పూర్ణాహుతి నివేదన,నీరాజన మంత్రపుష్పం,శాత్తుమరై ,తీర్ధ ప్రసాద గోష్టి కార్యక్రమాలను పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో నిత్యారాధన అనంతరం మహాకుంభ అభిషేక సంప్రోక్షణలో భాగంగా 6 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణమ్ బింబ, కుంభ ,మండల అగ్ని ఆరాధన మంత్ర హోమాలు,వారు నానువాక హోమం,జలాధివాసం,నిత్య పూర్ణాహుతి,నివేదన ,తీర్ధ ప్రసాద గోష్టి తిరువీధి ఆలయంలోకి వించేటువంటి వేడుకలను పంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు .ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు,ఉప ప్రధానఅర్చకులు,ఆలయ అనువంశిక ధర్మకర్త నర్సింహామూర్తి, ఈఓ ఏ భాస్కరరావు,డీఈవో భాస్కర్, ఏఈఓ గజ్వేల్ రఘు, సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాల భాగంగా మొదటి రోజు కొండపైన సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు విజయవాడ చెందిన ఎంపీ సుధాకర్‌తో కర్నాటకసంగీతం,7 గంటల నుండి ఎనిమిది గంటల వరకు హైదరాబాద్ వారితో శ్రీ షాంకారి కూచిపూడి నృత్యం,హైదరాబాద్ చెందిన ఇంద్ర కళానికేతన్ మహతి



బృందంతో కూచిపూడి నృత్యం నిర్వహించారు.

ఏర్పాట్లను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజరామయ్యర్

మహా కుంభ సంప్రోక్షణ కార్యక్రమం ఏర్పాట్లను రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ బుధవారం పరిశీలించారు.కలెక్టర్ ఎం.హన్మంతరావు, ఈవో ఏ భాస్కరరావుతో నిర్వహణకు సంబంధించిన చర్యలను,23న జరిగే సంప్రోక్షణ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులకు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.యాగనిర్వహణ, భక్తులకు రవాణా సదుపాయాలు,దర్శన ఏర్పాట్లు,ప్రసాదాల పంపిణీ, మెడికల్ క్యాంప్,పరిశుభ్రత నిర్వహణ ,పోలీస్ బందోబస్తు ,ట్రాఫిక్ నిర్వహణ,అంశాలపై సమీక్షించి సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి ,ఏసీపీ రమేశ్, ఇతర అధికారులు ఉన్నారు.

నీటిని వేడి చేసుకొని చల్లార్చి తాగాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి



ఆర్వో నీటిని తాగడం వల్ల కాళ్లనొప్పులు వంటి సమస్యలు వస్తాయని, మున్సిపల్ అందించే నీటిని వేడి చేసుకుని చల్లార్చి తాగితే ఆరోగ్య సమస్యలు రావని కలెక్టర్ హను మంతరావు తెలిపారు బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు భువనగిరి పట్టణం హనుమానువాడలోని ఏడవ వార్డులో కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ గంగాధర్లు కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.వార్డులో నెలకొన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కృష్ణావాటర్ సరిపోను వస్తున్నాయ లేదా అని ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కర్ని ఆరా తీశారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న వార్డు శుభ్రత, మురుగు నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా సాఫీగా పారేలా చెత్తను తీసివేయాలని, ప్రతి రోజు శుభ్ర పరచి పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు.దోమల బెడద లేకుండా చూడాలన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వార్డులో పని చేస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, బయోమెట్రిక్ , ఎంత మంది పని చేస్తున్నారని పరిశీలించారు. అనంతరం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త రేషన్ కార్డులు వచ్చాయా, రేషన్‌బియ్యం ప్రతి నెలా వస్తున్నాయా ..లేదా ? అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న గ్యాస్ సబ్సిడీ వస్తుందా లేదా అని నర్సింహా అనే వ్యక్తిని రూ.500కి గ్యాస్ వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. అప్పుడు వారు రాలేదని చెప్పడంతో వెంటనే సంబంధిత సివిల్ సప్లయ్ అధికారికి కాల్ చేసి సబ్సిడీ వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్స్ ఉచిత కరెంటు ఇస్తున్నారా లేదా అని అడిగి రాని వారికి సంబంధిత ఎస్ఈకి వాట్సాప్ ద్వారా అప్లికేషన్ పంపించి ఉచిత కరెంట్ వచ్చే విధంగా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి ఎంక్వయిరీకి వచ్చారా లేదా అని అడిగి రాని వారికి ఆర్పీ ద్వారా కొత్త అప్లికేషన్ చేయించాలని తెలిపారు. స్థానిక మహిళలు అభ్యర్థన(కోరిక) మేరకు కొత్తగా వాటర్ ట్యాంక్ నిర్మించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం స్థానిక దేవాలయం వెనుక కాలిగా ఉన్న ప్రదేశాన్ని శుభ్రం చేసి పూలు, పండ్ల మొక్కలు పెట్టి గార్డెన్ లాగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. కాలనీలో స్పెషల్ డ్రైవ్ పెట్టి కాలనీలో మురికికాల్వలు శుభ్రంగా ఉంచాలని శానిటరి ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) గంగాధర్, మున్సిపల్ కమిషనర్ రామలింగం,డీఈ కొండల్‌రావు పాల్గొన్నారు.



కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పుట్టగూడెం కార్యదర్శి అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఆ గ్రామస్తులు బుధవారం కలెక్టర్ హనుమంతరావుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఇండ్ల కొలతలకు ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.10 వేల నుంచి రూ.12 వేల వసూలు చేశారన్నారు.డిజిటల్ సర్వే అని చెప్పి మోసం చేశారని వివరించారు. పొడవు, వెడల్పు కొలతలు వేయకుండా ప్రయివేటు సర్వేయర్‌తో కుమ్మక్క య్యారని తెలిపారు. వెంటనే విచారణ చేపట్టి గ్రామస్తుల నుండి వసూలు చేసిన రూ.1.30 లక్షలను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో భూక్యా పవన్‌కల్యాణ్, శ్రీకాంత్, తరుణ్, నాని, ప్రవీణ్, వినోద్, విజయ్ ఉన్నారు.

పుట్టగూడెం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పుట్టగూడెం ఎంపీపీ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనం పిల్లలతో కలిసి భోజనం చేసి ఎలా ఉన్నదో పిల్లల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మూడవత్ రవీందర్‌నాయక్, వెంకటేష్, కార్తీక్, సతీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.





రైతులకు ఎల్టీలోను చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మెన్ మొగులగాని మల్లేశం గౌడ్ చేతుల మీదుగా ఎల్టీ లోన్లు తీసుకున్న రైతులకు చెక్కులు బుధవారం అందజేశారు.డెయిరీలోన్స్ రూ. 34,00500, షిప్ లోన్స్ రూ.25,40,000 మోటకొండూరు మండలం శాఖంపల్లి గ్రామానికి చెందిన పెద్దబోయిన మల్లేష్, సాపిడి ఉపేందర్, బొక్క నాగిరెడ్డి, బండ పూలమ్మ, వాకిటి శశి కుమార్‌రెడ్డి, వేల్పుల శ్రీరాములు, సాయిగూడెంకి చెందిన అల్వాల జగన్,టంగుటూరు గ్రామానికి చెందిన నోముల రాజు, వట్టిపల్లి నాగరాజు, శారజీపేటకి చెందిన బోదాసు నర్సింగ్ రావు, దిలావర్పూర్ కి చెందిన నుచ్చు నర్సయ్య, కొల్లూరుకు చెందిన శివరాత్రి ఉప్పలయ్య బహద్దూర్‌పేటకు చెందిన కూళ్ల మంగమ్మ అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్లు భైరపాక లక్ష్మి,విద్య సాగర్‌రెడ్డి, కేతావత్ సుందరయ్య, దారెడ్డి శేఖర్‌రెడ్డి, మారుపల్లి బుచ్చయ్య, బీస కృష్ణంరాజు, దడిగె అంజయ్య, కూళ్ల సిద్దులు, అరె మల్లేషం, గవ్వల నర్సింహులు, బీజని ఉపేష్,సంఘంసెక్రెటరీ ఇందూరి వెంకట్‌రెడ్డి, రైతులు, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీముత్యాలమ్మ, నాభిశిల విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని గొల్నేపల్లిలో మాజీ సర్పంచ్ గూడూరు శివశాంత్‌రెడ్డి సౌజన్యంతో నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో బుధవారం వేద పండితులు బ్రహ్మ శ్రీ కుంభారే మాధవ మహారాజ్ బృందంచే ఆలయంలో నాభిశిల విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి విగ్రహ దాత హైదరాబాద్‌కు చెందిన సద్ది సందీప్‌రెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్‌రెడ్డి, శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, తుమ్మల యుగంధర్‌రెడ్డి, మంగళారం వెంకట్‌రెడ్డి, ముదిరెడ్డి సుధీర్‌రెడ్డి, కోమటిరెడ్డి మాధవరెడ్డి, చిన్నంశెట్టి మధు, గంగాపురం హరిశంకర్, జోగు యాదయ్య, బురుకలకుమార్, వడిశర్ల మల్లేశం, సోలిపురం సాగర్‌రెడ్డి, వెంకటపాపిరెడ్డి, చిలుగురి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలను, పేదలను మోసం చేయడం

పాలకులకు పరిపాటే

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి



కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలవడానికి వ్యవసాయ కూలీలకు, పేదలకు అనేక వాగ్దానాలు ఇచ్చి, సంక్షేమ పథకాలు ప్రకటించి ఎన్నికల్లో గెలిచిన తర్వాత వాటిని అమలు చేయకుండా కూలీలను, పేదలను మోసం చేయడం పాలకులకు పరిపాటిగా మారిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్ భువనగిరిలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం పాటుపడతామని చెప్పి మొన్న ప్రకటించిన బడ్జెట్‌లో సంక్షేమరంగంతో పాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కూడా నిధులు తగ్గించారన్నారు. ఉపాధి హామీ చట్టానికి రూ. 2.5 లక్షల వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉంటే కేవలం రూ.86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు.కూలీలకు వారం వారం డబ్బులు కూడా చెల్లించడం లేదన్నారు.ఇప్పటికైనా తగిన నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. రోజు కూలి రూ.800 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12వేలు, పట్టణ కేంద్రాలలో ఉపాధి పనులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అడిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి భిక్షపతి, బోయ యాదయ్య, కొండాపురం యాదగిరి, మానె సాలయ్య, రాపోతు పద్మ, జాలపు లక్ష్మి, చక్కిల్ల ఉపేంద్ర పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ జయంతి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రం లో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ, జయంతి సందర్భంగా రాజపేట చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలతో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల రాజు,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ప్రముఖ న్యాయవాది పెంట రమేష్, అంకతి భాస్కర్, ఐరేని పరుశరాములు, సంఘం వేణు, ఆడేపు గణేష్, సిద్దులు, ఉల్లి రమేష్, సోమసాని శేఖర్, దిడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.రాజపేట ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద హిందూ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ



రామన్నపేటలో...

ఛత్రపతిక శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండలఅధ్యక్షుడు మేకల రమేష్, రాజపేట మండలసామాజికవేత్త నాయకులు గౌటె లక్ష్మణ్, బిజేపీ నాయకులు బూర్గు శేఖర్‌రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, అంకతి భాస్కర్, ఎర్రగోకుల వినోద్, మెండు భగవాన్‌రెడ్డి, పారుపల్లి మాజీ సర్పంచి గౌరబక్కయ్య, మహ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : జిల్లాకేంద్రంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర



భువనగిరిలో..

సహాయ కార్యదర్శి ఇటికల దేవేందర్,టీఎంసీ రాష్ట్ర కన్వీనర్ సిర్పంగ శివలింగం, మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, నాయకులు పడిగల ప్రదీప్, బానోత్‌నాయక్, డాకురి ప్రకాష్,పాశం శివానంద్, బర్రె నరేష్ పాల్గొన్నారు.

రామన్నపేట: మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో బీజేపీ మండల అధ్యక్షులు బండ మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు అంజయ్య, మండల నాయకులు మల్లికార్జునచారి, సంతోష్ కుమార్, దావునూరి అజయ్, బొడిగె వెంకట్, రేపాక లింగస్వామి,



రాజపేటలో...

బోయపల్లి ప్రవీణ్ కుమార్, గన్నెబోయిన మధు,పొట్టబత్తుల వెంకటేశ్ పాల్గొన్నారు.



పద్మశాలి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా అమరేందర్

నవతెలంగాణ-రామన్నపేట

పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన పున్న అమరేందర్‌ను నియమిస్తూ ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ సమక్షంలో బుధవారం హైదరాబాదులోని నారాయణగూడ పద్మశాలిభవన్‌లో పద్మశాలి సంఘం జాతీయఅధ్యక్షులు కందగట్లస్వామి నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక ఆ సంఘం నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఎర్ర దేవదానం మృతి పట్ల పలువురి సంతాపం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం సాయి గూడెం చెందిన రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్, ఎర్రదయామణి భర్త , బీ ఆర్ఎస్ నాయకులు ఎర్ర దేవదానం ఇటీవల హైదరాబాదులో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు.కాగా బుధవారం ఆయన మృతి పట్ల కుటుంబసభ్యులకు మున్సిపల్ మాజీ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, బాలసుగుణ ఫౌండేషన్ చైర్మెన్ యేలుగల కుమారస్వామి పరామర్శించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో జన్మించిన ఎర్ర దేవదానం అడ్వకేట్‌గా, సాంఘిక సేవ, సంఘ నాయకులుగా 30 ఏండ్ల నుండి ఆలేరు పరిసర ప్రాంత ప్రజలకు సేవలందించారు. పరామర్శించిన వారిలో గ్రామశాఖ అధ్యక్షులు గంగదారి సుధీర్‌కుమార్, కొండ చంద్రారెడ్డి ,బొడ్డు సిద్ధులు,సంగిస్వామి, అల్వాల జగన్, రత్నాకర్ తదితరులు ఉన్నారు.



జాతీయ కరాటే విజేతలను సన్మానించిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని చౌళ్ళరామారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు టీ. సంకీర్తన, యు. శ్రీవల్లి, టీ. శైలజలు భువనగిరిలో స్టాండర్డ్ శిటొర్యు ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారు.కాగా విజేతలను మాజీ సర్పంచ్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్‌రెడ్డి పాఠశాల ఆవరణలో బుధవారం శాలువాలతో సన్మానించడంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శణాలఅంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బొమ్మాయిపల్లిలో రైతులకు కృషి అనుభవ కార్యక్రమం పై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్


భువనగిరి శివారులోని బొమ్మాయిపల్లి గ్రామంలోని పాలకేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం గ్రామీణ వ్యవసాయం కృషి అనుభవ కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు గ్రామంలో గల సహజ వనరులు, వాటి వినియోగం, పంటలు, పరిస్థితులు, సాధ్యమైన పరి ష్కారాలను రైతులు, అధికారుల భాగస్వామ్యంతో తెలుసుకొని గ్రామ సామాజిక పటం,సమస్యల పరిష్కార చెట్టు, కాలక్రమం, వనరుల పటం, ప్రాధాన్యత ర్యాంకింగ్,కలనుగుణ విశ్లేషణ పటాల ద్వారా వివరించారు.వారిలో అధిక దిగుబడి పాటించాల్సిన మెళకువలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బి.అనల్ కుమార్, శాస్త్రవేత్త మధుశేఖర్, కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సిహెచ్ వెంకటరెడ్డి, ఎం నరసింహారెడ్డి, కె.సంతోష, మోదిన్, బి. స్వామి, జగన్మోహన్‌రెడ్డి, ఆర్గానిక్ ఫార్మర్ బలరెడ్డి, రైతులు,విద్యార్థినిలు శ్రావణి, అంజలి, శిరీష, సుజాత, శ్రీలత, శివాని పాల్గొన్నారు.



వైభవంగా స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం శ్రీశ్రీశ్రీ దండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళశాసనములతో భూలోక వైకుంఠ దివ్య క్షేత్రంలో నవాహ్నిక పంచకుండాత్మక ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి.బ్రహ్మోత్సవాల సంద ర్భంగా బుధవారం తెల్లవారు జామున మంచు నిండిపోయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాలపై సూర్యకాంతి కిరణాలు పడ్డాయి.ఆ సమయంలో భక్తులు ఆనందానికి గురయ్యారు. బ్రహ్మోత్సవాలకు పోలీస్ శాఖ ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేసింది. ముందస్తుగా రాచకొండ సీపీ సుధీర్‌బాబు స్వర్ణగిరిని సందర్శించి ఏరుపాట్లపై ఆరాతీసి దేవాలయ అధికారులకు పోలీస్ సిబ్బందికి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ నియంత్రణకు, భక్తుల సౌకర్యాల కోసం పలు సూచనలు చేశారు. ఉప్పల్ నుండి భువనగిరి బస్టాండ్ నుండి స్వర్ణకిరికి వెళ్లడానికి ప్రత్యేకమైన బస్సు సౌకర్యం ఆర్టీసీ వారు ఏర్పాటు చేశారు .బస్సులతో పాటు ఆటోలు ఘట్కేసర్, భువనగిరి, యాదగిరిగుట్ట, స్థానిక ఎల్లమ్మగుడి నుండి నేరుగా దేవాలయ ప్రాంగణంలోకి తీసుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాయి.



అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోనిశ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పులిపలుపుల మహేష్ గౌడ్,బోడపట్ల సిద్ధులు, స్వామి,కిషన్ గురుస్వామి,బోడ పట్ల రాజశేఖర్,నవీన్‌కుమార్, కుమారస్వామి, సత్తి ,కుండే వెంకటేష్,బండ శ్రీను,సుధగాని సాగర్, బైరపాక నరేష్ , రాజు, విష్ణువర్ధన్ అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల సమయంలో విద్యార్థినులు ఒత్తిడికి గురికావొద్దు

- సైకియాట్రిస్ట్‌డాక్టర్ శ్రీ ప్రీతిస్వరూప్



నవతెలంగాణ-అడ్డగూడూర్

మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘికసంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,కళాశాలలో సైకియాట్రిస్ట్(మానసిక వైద్యుడు) డాక్టర్: శ్రీ ప్రీతి స్వరూప్ మంగళవారం సందర్శించారు. అనంతరం వారు విద్యార్థినులతో మాట్లాడుతూ విద్యార్థినులు పరీక్షల సమయంలో ఆందోళనకు, స్ట్రెస్‌కు గురికాకుండా ఉండడానికి మెడిటేషన్, మంచి ఆహారం, మంచి నిద్ర, అవసరమని అవగాహన కల్పించారు. రివిజన్‌సమయంలో కొత్తఅంశాలు నేర్చుకొని భయాందోళనకు గురికావొద్దన్నారు.ఏదైనా సమస్య ఉంటే టోల్‌ఫ్రీనెంబర్ 14416కు కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి భరత్‌రాథోడ్, గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ విజీనా చౌదరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య బృందం, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని బాబన్‌సాహెబ్‌గూడెం ఎస్సీ కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ముత్యాలమ్మ తల్లి దేవాలయ నిర్మాణంకు కొండ నాగయ్యగౌడ్ ట్రస్టు చైర్మెన్ కొండ శ్రీనుగౌడ్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్యగౌడ్, ప్రతినిధులు భూపతి వెంకట్ నారాయణగౌడ్, కొండ యాదగిరిగౌడ్, చొగోని వెంకన్నగౌడ్, మాదగోని వెంకన్న గౌడ్, భూపతి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఎస్‌టీఓ కార్యాలయం

- చెట్టుకిందే విధులు నిర్వర్తిస్తున్న ఎస్‌టీఓ

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సబ్ ట్రెజరీ కార్యాలయం శిథిలావస్థకు చేరి సంవత్సరాలు గడుస్తున్నా నూతన భవనం ప్రారంభోత్సవం చేయకపోవడంతో అటు ఉద్యోగులకు, ఇటు ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఏక్షణం పైపెచ్చులు ఊడి తమపై పడతాయో అంటూ భయం భయంతో కార్యాలయంలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ఏకంగా ఎస్ టి ఓ కార్యాలయం ముందున్న చెట్టు కిందే విధులు నిర్వర్తిస్తుండటం విశేషం.నియోజకవర్గ కేంద్రంలోని ఎస్‌టీఓ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.15 లక్షల నిధులు వెచ్చించి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 2020 సంవత్సరంలో శంకుస్థాపన చేసి నూతన భవనాన్ని నిర్మించారు. భవనాన్ని నిర్మించిన సంబంధిత గుత్తేదారు నిధులు సరిపోకపోవడంతో ఫ్లోరింగ్ చేయలేదు. దీంతో నూతన ఎస్టీఓ కార్యాలయం భవనం పనులు అర్ధాంతరంగా నిలిచాయి.కానీ



అప్పటినుండి ఫ్లోరింగ్ చేసేందుకు నిధులు కేటాయించాలని సంబంధిత కాంట్రాక్టర్ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది.అందుచేత నూతన ఎస్ టి ఓ కార్యాలయం ఇప్పటివరకు ప్రారంభోత్సవానికి నోచుకోక ఉత్సవవిగ్రహంగా మారింది.అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ఎస్టీఓ కార్యాలయ ఉద్యోగులు శిథిలమైన భవనములోనే బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అసంపూర్తిగా ఉన్న నూతన ఎస్‌టిఓ కార్యాలయ భవనానికి నిధులు వెచ్చించి కార్యాలయాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని నియోజకవర్గంలోని పలు మండలాల ఉద్యోగులు కోరుతున్నారు.

ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తా:

ఎస్‌టీఓ నిమ్మల వెంకన్న



తాను ఇటీవలే తుంగతుర్తి ఎస్‌టిఓగా పదవీ బాధ్యతలు చేపట్టానని, కార్యాలయం మొత్తం శిథిలమై ఉన్నదని పైపెచ్చులు ఊడిపడుతున్నాయని ఎస్‌టీఓ వెంకన్న తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి,త్వరలో నూతన భవనంలోకి మార్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

సమస్యలకు నిలయంగా రామన్నపేట ఏరియాస్పత్రి

- గర్భిణులకు డెలివరి చేయకుండా ఇతర ఆస్పత్రులకు పంపిస్తున్న వైనం

నవతెలంగాణ-రామన్నపేట



కలెక్టర్, జిల్లాస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పలుమార్లు సందర్శించి తనిఖీలు చేస్తూ హెచ్చరిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఉద్యోగుల తీరు మారడం లేదని, ఆస్పత్రి పరిసరాలు మురికికూపంగా మారాయని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్‌కుమార్ విమర్శించారు.డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో సర్వే నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజు వందలాదిమంది ఔట్ పేషెంట్లు వచ్చే ఏరియా హాస్పిటల్‌లో 24 మంది డాక్టర్ల ఉండాల్సి ఉండగా కేవలం ఎనిమిది మంది డాక్టర్లు మాత్రమే ఉన్నారన్నారు. కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం లేదన్నారు. గర్భిణులు డెలివరీ కోసం వస్తే సరైన సదుపాయాలు లేవని, వేరే హాస్పటల్‌కు వెళ్లాలని భయపెడుతూ పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిని పరిశీలిస్తున్న క్రమంలో మరుగుదొడ్లలో తాగిపడేసిన మద్యం సీసాలు దర్శనమిచ్చాయని, మరుగుదొడ్లు నిండిపోయి మురు గునీరు బయటికి కంపు కొడుతున్న కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. డ్రయినేజీ మొత్తం బయటకు వెళ్లకుండా ఉండడంతో పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తూ ఆస్పత్రి లోపలికి వస్తున్నాయన్నారు.దీంతో పేషెంట్లు కొత్త రోగాల బారిన పడుతున్నారన్నారు.ఆస్పత్రిలో రెండు ఓపీ కౌంటర్లు ఉండాల్సి ఉండగా ఒక్కటే ఉందన్నారు.అనంతరం సమస్యల పరిష్కారం కోసం ఆస్పత్రి సూపరింటెండెంట్ ఈశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పోగుల ఉపేందర్, బొడిగె వెంకటేష్, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము, నాయకులు వాకిటి శ్రీను, రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ గెలవాలంటే నర్సిరెడ్డి గెలవాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు. బుధవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సిరెడ్డి గెలిస్తే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం



నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు జెట్టి కమల, జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, సీనియర్ యుటిఎఫ్ నాయకులు చెన్న సైదులు, బాల సైదిరెడ్డి,మండలాల నాయకులు శ్రీమన్నారాయణ, చిరంజీవి, గోవింద శ్రీను, వడ్లానపు రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, చిక్కుళ్ళ గోవిందు, రేపాకుల రామకృష్ణ, లక్ష్మీకాంత్, శ్రీనివాసరెడ్డి, స్రవంతి, జ్యోతి, కిరణ్ బాబు,చంద్రశేఖర్, సైదులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

- 26 , 27 తేదీల్లో వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు
- 28వ తేదీన శివపార్వతుల కల్యాణ మహోత్సవం
- ఆలయ కమిటీ చైర్మెన్ వెదిరె విజేందర్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



ఈ నెల 26 నుండి మార్చి2 వరకు జరిగే మండలంలోని కొంపెల్లి శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు నియోజకవర్గంలోని వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మెన్ వెదిరె విజేందర్ రెడ్డి కోరారు. బుధవారం శివాలయం వద్ద గ్రామ ప్రజలతో కలిసి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్స్ , కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి 27 తేదీలో వేదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే మండల స్థాయి కబడ్డీ పోటీలలో మండలంలోని అన్ని గ్రామాల యువకులు పాల్గొనాలని సూచించారు. విజేతకు ప్రథమ బహుమతి రూ.15 వేలు, ద్వితీయ బహుమతి రూ.7500 వేలు అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జాల వెంకన్న యాదవ్, బోయపర్తి లింగయ్య, దాం యాదయ్య, డాన్ లింగయ్య, జీడిమడ్ల యాదయ్య, జె. వెంకటయ్య, బాజా మనోజ్, యం శంభు లింగం, సంకు శంకర్3, సూర శంకరయ్య, నాంపల్లి కృష్ణ, వడ్డేపల్లి దుర్గాప్రసాద్, జాల నరసింహ ,వసంతు, మల్లేష్, శ్రీశైలం, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు ఆదాయం..మున్సిపాలిటీ పాలు



- గట్టు ఆదాయం గ్రామ పంచాయతీ పాలు
- ఎక్కడా లేని విధంగా పెద్దగట్టు ఆదాయంలో కొర్రీలు
- జాతర ఆదాయం దేవాలయానికే చెందాలంటున్న యాదవ సంఘాలు

నవతెలంగాణ-సూర్యాపేట

శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర ఆదాయం సొమ్ము ఒకరిది సోకొకరిది అన్న చందంగా మారింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పెద్దగట్టులో మాత్రమే జాతర ఆదాయం మున్సిపాలిటీకి చేరుతోంది. కాగా దూరజ్‌పల్లి గ్రామం మున్సిపాలిటీలో విలీనం కాకముందు గట్టు ఆదాయం గతంలో గ్రామపంచాయతీకి వెళ్ళేది. దీనిపై ఆ రోజుల్లో యాదవ సంఘాలు కోర్టుకు కూడా వెళ్లాయి. ఈ క్రమంలో కోర్టు గట్టుపైన ఆదాయాన్ని దేవస్థానానికి, గట్టు కింది ఆదాయాన్ని గ్రామపంచాయతీలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో భారీ ఆదాయం అంతా గ్రామ పంచాయతీకి వెళుతోంది. ఇక దూరజ్ పల్లి మున్సిపాలిటీలో విలీనం అయినప్పటి నుండి పెద్దగట్టు జాతర ఆదాయం మున్సిపాలిటీకి వెళుతోంది. దీని వల్ల జాతర సమయంలో దేవాలయం అభివృద్ధి లేక వసతులు కల్పించక భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారే తప్ప గట్టు అభివృద్ధి వసతుల ఏర్పాటు మాత్రం శూన్యం. రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతర తర్వాత శ్రీలింగమంతుల పెద్దగట్టు జాతర అంతటి ప్రాచుర్యాన్ని పొందినది. ఈ నెల 16న ప్రారంభమైన జాతర 20వ తేదీతో ముగుస్తుంది. దాదాపుగా 30 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. జాతర కోసం గుట్ట కింద చుట్టూ వెలిసే సర్కస్, మ్యాజిక్ షో, రంగుటరాట్నం, ఎగ్జిబిషన్, పలు తినుబండారాల షాపులు, స్థలాలు అద్దెకు ఇవ్వడం, ఇలా ఎన్నో షాపుల ఏర్పాటు కోసం మున్సిపాలిటీకి చాలన్ కట్టి వేలం పాట ద్వారా కాంట్రాక్టర్లు దక్కించుకుంటారు. వేలం పాట ద్వారా ఈసారి దాదాపుగా అరకోటికి పైగా ఆదాయం సమకూరింది. కానీ ఇందులో నుంచి ఒక్క పైసా కూడా దేవాలయ అభివృద్ధికోసం ఖర్చు చేయకపోవడం గమనార్హం. ఇదిలావుండగా ప్రభుత్వం దేవాలయం అభివృద్ధి కి ఐదు కోట్లు మంజూరు చేయగా అందులో మున్సిపాలిటీకి రూ.ఒక కోటి 30లక్షలు కేటాయించారు. ఇందులో ఎంత ఖర్చు చేశారో తేలాల్సి ఉంది.

ఆది నుండి దేవుని ఆదాయం గ్రామపంచాయతీకే..

ప్రస్తుతం మున్సిపాలిటీకి

హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలనలో ఉండగా జాతరపై పూర్తి అజమాయిషీ ఈ ప్రాంతంలోని కొంత మంది పెత్తందార్ల చేతిలో ఉండేది. కాగా ఆనాడు జాతర ఆదాయం గ్రామ పంచాయతీకే చేరేది. కానీ పంచాయతీ బోర్డు దేవాలయ అభివృద్ధిని పట్టించుకోక పోవడంతో ఇక్కడి యాదవులంతా ఏకమై 1970లో ట్రస్టు బోర్డును ఏర్పాటు చేసుకున్నారు. చట్టపరంగా దేవాలయానికి రావాల్సిన ఆదాయం పొందటానికి ఆనాడు వారు హైకోర్టును ఆశ్రయించారు. గుట్టకింద వచ్చే ఆదాయం గ్రామ పంచాయితీకి, గుట్టపైన హుండీ ఆదాయం ట్రస్టు బోర్డుకు వచ్చేలా అప్పటి కలెక్టర్ ఎ.కె. గోయల్ ఒక పరిష్కారాన్ని కుదిర్చారు. కానీ లింగమంతుల స్వామి జాతరకు వచ్చే భక్తులు



గొర్రెలను బలి ఇచ్చేవారే కాని హుండీలో కానుకలు వేసేది మాత్రం తక్కువగా ఉండేది. దీంతో ట్రస్టు బోర్డు మళ్లీ కలెక్టర్కు విజ్ఞప్తి చేయగా తర్వాత వచ్చిన కలెక్టర్ దయాచారి అంతకు ముందు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసి ఆదాయం మొత్తం గ్రామపంచాయతీకి చెందాలని ఆదేశించారు. అదే విధంగా ఆనాడే జాతరలో జంతు బలిని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. జానపద ఆచారాలను పాటించే యాదవుల మనోభావాలు దెబ్బతీయవద్దని ట్రస్టు బోర్డు హైకోర్టును ఆశ్రయించింది. అప్పటి గవర్నర్ కుమారి కుముదెబెన్ జోషి ,దేవదాయ, ధర్మాదాయ శాఖ జాయింట్ కమీషనర్ అరుణకుమారిలు జోక్యం చేసుకున్నారు. పైన వచ్చే ఆదాయాన్ని ట్రస్టు బోర్డుకు? చెందేలా ఆదేశాలు జారీ అయ్యేందుకు సహకరించారు. ఇక కాలక్రమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో పెద్దగట్టు కు చైర్మన్‌గా ఉన్న మద్దిశ్రీనివాస్ యాదవ్ అరకోర ప్రభుత్వ నిధులతోపాటు యాదవ కులపెద్దలు, సంఘాలు, దాతల విరాళాలతో దేవాలయాన్ని విస్తరింప చేశారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా 2015 నుంచి జరిగిన జాతర సందర్భాల్లో రూ.12 కోట్లను అభివృద్ధి కోసం కేటాయించింది. ఈ సారి పెద్దగట్టు జాతర ఆదాయాన్ని మాత్రం దేవస్థానానికే చెందాలని యాదవ హక్కు దారులు, కులపెద్దలు, పూజారులు, సంఘాలు, మాజీ చైర్మన్లు డిమాండ్ చేస్తున్నారు.

ఇసుక అక్రమ రవాణాను ఆపాలని ఆందోళన

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలం రేణిగుంట బేగంపేట వాగు నుండి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. అటు రెవెన్యూ ఇటు పోలీసు అధికారులు పట్టించు కోవడంలేదని ఆరోపిస్తూ రైతులు,సీపీఐ నాయకులు బుధవారం రోడ్డెక్కి తమ ఆందోళన తెలియజేశారు. డంపింగ్ వద్ద జేసీబీని, ట్రాక్టర్‌ను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా సీపీఐ మండలకార్యదర్శి చిగుళ్ల లింగం మాట్లాడుతూ నిత్యం 30కి పైగా ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణా చేస్తూ రూ.లక్షలు గడిస్తున్నారని తెలిపారు. విషయాన్ని రెవెన్యూ,పోలీసు అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. జేసీబీతో నీరు ప్రవహిస్తున్న వాగు నుండి ఇసుక రవాణా కొన సాగుతుండడంతో అధికారుల తీరు అర్థ మవుతుందన్నారు. వాగు సమీప రైతులు అడ్డుకున్నప్పటికీ, హెచ్చరించినప్పటికీ దొంగతనంగా ఇసుక రవాణా చేస్తున్న వారి పెత్తనం పెరిగిపోయిందని అందుకు అధికారులే కారణమన్నారు. కొందరు నాయకులు ఇసుక మాఫియా లీడర్లుగా మారారని స్పష్టం చేశారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోచయ్య, హరినాథ్ పాల్గొన్నారు.

మూసీనీటి శుద్ధి కోసం ఎస్టీపీల బదులు ఈటీపీలు నిర్మాణం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

మూసీ నీటి శుద్ధి కోసం యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వం నిర్మాణం చేస్తానని చెప్పిన ఎస్టీపీల బదులు ఈటీపీలు నిర్మాణం చేయాలని మూసీ ప్రక్షాళన కృష్ణా గోదావరి జలాల సాధన వేదిక గౌరవాధ్యక్షులు పిట్టల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో వేదిక కన్వీనర్ మాటూరి బాలరాజుగౌడ్ అధ్యక్షతన జరిగిన మూసీ ప్రక్షాళన కృష్ణా గోదావరి జలాల సాధన వేదిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడారు. గత ప్రభుత్వాలు నీటిశుద్ధి కోసం నాగోల్, ఉప్పల్ ప్రాంతాల్లో ఎస్టీపీలు నిర్మాణం చేసినప్పటికీ శుద్ధి చేసిన తర్వాత ఆ మురికి నీరు మూసీ నదిలో కలుస్తున్నాయన్నారు.వేలాది పరిశ్రమల యొక్క వ్యర్థ పదార్థాలను మూసీలో కలపడం వల్ల మూసీ నీళ్లు కలుషితమైతున్నాయని తెలిపారు. పారిశ్రామిక వ్యర్థ పదార్థాల నీటిని శుద్ధి చేయడం కోసం ఈటీపీలను మూసీ నది నుండి పంట పొలాలకు వెళ్లే ఫీడర్ ఛానల్స్ వద్ద నిర్మించాలని డిమాండ్ చేశారు.మూసీ నీటికి ప్రత్యామ్నాయంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో గోదావరి జలాలను బస్వాపురం రిజర్వాయర్‌లోకి వచ్చే మెయిన్ కెనాల్ నుండి డైవర్షన్ కెనాల్ ఏర్పాటు చేసి వడపర్తి తత్వంలోకి నీళ్లు మళ్లించాలని డిమాండ్ చేశారు. బస్వాపురం రిజర్వాయర్ నుండి కిందికి వెళ్లే కెనాల్ ద్వారా జిల్లాలోని చెరువులను, కుంటలను నింపేందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేదిక గౌరవ సలహాదారులు ఎండి జహంగీర్, పి.చిన్నయ్య, వేదిక కో-కన్వీనర్లు కొండమడుగు నర్సింహ, కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిర్పంగి స్వామి, కోట రామచంద్రారెడ్డి, కందాడి సత్తిరెడ్డి, నాయకులు గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, పైళ్ల యాదిరెడ్డి, చీరిక అలివేలు, చీరిక సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, మచ్చ భాస్కర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆడెపు వర్షిత ఎంపిక

నవతెలంగాణ-పెద్దవూర



మండల ంలోని వెల్మగూడెం జెడ్పిహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న ఆడెపు వర్షిత ఈనెల 9న నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో జరిగిన సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 20 నుండి నుండి 23 వరకు వికారాబాద్ జిల్లాలో జరిగే సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో నల్గొండ జిల్లా జట్టు తరపున పాల్గొననున్నారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీదేళ్ల శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయుడు లెనిన్‌బాబు విద్యార్థినిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వసంత్‌కుమార్, హిమవంతురెడ్డి ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, రామాంజిరెడ్డి, వెంకటయ్య, శకుంతల, సమత, అయేషా పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



మున్సిపాలిటీ పరిధిలోని 6వవార్డుకు చెందిన కొండ లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం దశదినకర్మ సందర్భంగా కొండ నాగయ్యగౌడ్ ట్రస్ట్ చైర్మెన్ కొండ శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నకరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్యగౌడ్, ప్రతినిధులు కొండ యాదగిరి గౌడ్, చౌగోని వెంకన్న గౌడ్, కొండ శ్రీను గౌడ్, మాదగోని వెంకన్న గౌడ్, కొండ సైదులు గౌడ్, కొండ వెంకన్న గౌడ్, కొండ శ్రీను గౌడ్, కొండ వెంకటేశ్వర్లు గౌడ్ ఉన్నారు.

కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యా యమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ రూపొందించకుండా దోపిడి వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటని ఎంసీపీఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్‌రెడ్డి, వస్కుల మట్టయ్య,గోనె కుమారస్వామి,వరికుప్పల వెంకన్న, వనం సుధాకర్ ,పెద్దారపు రమేష్, యస్ కే నజీర్ వస్కుల సైదక్క, పోతుగంటి కాశీ, నర్రా ప్రతాప్, వంగాల రాగసుధ, కన్నం సంధ్య, మాస్ సావిత్రి, కన్నం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణమహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నిదానపల్లి గ్రామంలో మల్లన్నగుట్టపై ఉన్న (చిన్న శ్రీశైలం) శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కల్యాణ మహోత్సవ ఆహ్వానపత్రికను బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బేతోజు సత్యనారాయణ శాస్త్రి, ఉత్సవ కమిటీ చైర్మెన్ సల్ల భిక్షంయాదవ్, కమిటీ సభ్యులు కొనతం నాగభూషణం, వల్లమల మల్లేశం, పోతగోని భాగ్యమ్మ, వర్కాల నరేష్, నారపాక రాజ్ కుమార్, సల్ల నరసింహ, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ బుచ్చిబాబుగౌడ్, వర్కాల మొగులయ్య, కొండ శేఖర్, దయ్యాల బిక్షమయ్య, నారపాక లక్ష్మణ్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

ఛత్రపతి శివాజీ జయంతిని పుర స్కరించుకొని నవ్య చారిటబుల్ సొసైటీ ఆధ్వ ర్యంలో బుధవారం తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు పులిగిల్ల అభిరామ్, సోమనబోయిన ధీరజ్, సింగం ముకేశ్, మాదగోని రవీందర్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

గురువారం | ఫిబ్రవరి 20, 2025 | www.navatelangana.com

సాంబశివరావు 73వ జయంతి

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే అంబేద్కర్ చౌరస్తా వద్ద సామాజిక తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో సాంబశివరావు 73వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ ఉద్యమాల ఉపాధ్యాయుడు, కులవర్గ సిద్ధాంతకర్త, ఊసగారని, సమాజంలో వర్గమే కాదు కులం కూడా ఉన్నదని అన్నారు. కారంచేడు ఘటనలో వర్గంతో పాటు కులాన్ని కూడా రూపుమాపాలని కుల వర్గ సిద్ధాంతాన్ని రూపకల్పన చేసి మారోజు వీరన్నతో కలిసి కులవర్గ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చారు. అట్లనే మైదాన ప్రాంతాలలో పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు,జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్య, సామాజిక ఉద్యమకారులు బీఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్, పోరేళ్ళ లక్ష్మయ్య వంగరి బ్రహ్మం, కందుకూరి శ్రీనివాస్, సంగేపాక రవి, వెంకన్న, తిరుపతి, యాదగిరి, లక్ష్మీనారాయణ, వీరన్న, యాదగిరి పాల్గొన్నారు.

దామరచర్ల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవ తెలంగాణ-దామరచర్ల



దామరచర్ల లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. పరిసరాలు, వంటగది, తరగతి గదులు, మరుగు దొడ్లు పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను తనిఖీ చేశారు. నెలలోపు అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.అంతకు ముందు తహశీల్దార్ కార్యాలయాన్నీ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.వాడపల్లి వద్ద శివరాత్రి సందర్భంగా చేపట్టాల్సిన వసతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు పాల్గొన్నారు..

అధిక ధరలపై చర్యలేవి..?

- గల్లీ కో షాపు,షాపుకో రేటు
- వస్తువు ఎక్సైర్ అయినా అమ్మడే
- కిరాణా షాపు ముసుగులో బెల్ట్ షాపులు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలో కిరాణా షాపులు, ఇతరత్రా నిత్యావసర వస్తువుల షాపులు, ఫుడ్ కోర్ట్ కు సంబంధించిన షాపులు వందల సంఖ్యలో వెలిశాయి. పుట్టగొడుగుల్లా రోజురోజుకు గల్లీకో షాపు తయారైతుంది. పోటా పోటీగా షాపులను పెడుతూ నిర్వాహకులు తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు.అన్ని రకాల వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇంతజరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

మండలంలోని కొన్ని షాపుల్లో ఎమ్మార్పీ ధర కంటే అధికంగా వస్తువులను అమ్ముతున్నారు. ఒకే వస్తువుపై గల్లీ కో రేటు ఉంటుంది.కూల్ డ్రింక్స్ 1.5 బాటిల్ 65 కి గాను70,2 లీటర్స్ 100 లకు గాను 110 అమ్ముతున్నారు.ఇలా అన్ని కూల్ డ్రింక్స్ పై ఐదునుండి పది రూపాయలు ఎక్కువ అమ్ముతున్నారు.వాటర్ బాటిల్స్ షాప్ కో కంపెనీ ఉంటుంది. రేటు మాత్రం సేమ్ ఉంటుంది.కోడిగుడ్డు రూ.6- 8 రూపాయలకు, అదేవిధంగా బల్కులో ఆఫర్లపై వచ్చే వస్తువులను సైతం రేటుతో అమ్ముతున్నారు. పప్పు, ఉప్పు, పాలు, పెరుగు, పంచదార, అల్లం, బెల్లం ఇలా ఒక్కటేంటి నిత్యావసర సరుకులపై ఊరుకో రేటు ఉంటుంది. ఎవరైనా కొనుగోలుదారులు



అధిక రేటు ఏంటి అని అడిగితే షాపుల యజమానులు 'మా షాపులో రేటు అంతే ఉంటది నీ ఇష్టం ఉంటే కొను లేకుంటే పో' అని ఘాటుగా సమాధానం ఇస్తున్నారు. కొన్ని సందర్భాలలో అడిగినందుకు గొడవలైన సందర్భాలు ఉన్నాయి.సమీప టౌన్ కి వెళ్లలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రజలు వస్తువులను కొంటున్నారు.

క్వాలిటీలో తేడాలు..

ఒక్కో షాపులో ఒక్కో విధంగా వస్తువుల్లో క్వాలిటీలో తేడాలు ఉంటున్నాయి. హోల్ సేల్ ,రిటైల్ షాపుల్లో ఉన్న వస్తువులకు గ్రామాలలోని గల్లీలో ఉన్న షాపులో ఉన్న వస్తువులకు క్వాలిటీకి చాలా తేడాలు ఉంటున్నాయి.షాపుల నిర్వాహకులు నాసిరకం వస్తువులు తెచ్చి అమ్మకాలను కొనసాగిస్తున్నారు. రేటు ఒకే విధంగా ఉంటుంది కానీ వస్తువు క్వాలిటీలో తేడాలు ఉంటున్నాయి.కొన్ని షాపుల నిర్వాహకులు కాలం చెల్లిన వస్తువుల అమ్ముతూ అమాయకులను మోసం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.అడిగినప్పుడే అయ్యో అనడం మళ్లీ అదే తంతు కొనసాగించడం ఆనవాయితీగా మారింది.

కిరాణా షాపుల ముసుగులో బెల్ట్ షాపులు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాపుల రద్దుకు శ్రీకారం చుట్టారు.మహిళలు ఆ నిర్ణయం పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు.మొదట్లో ఈ విషయంపై గ్రామాలలో కొంత సీరియస్ గానే ఉన్న రాను రాను మండలంలోని కొన్ని గ్రామాలలో ప్రభుత్వ నిర్ణయాలను బేఖాతరు చేస్తూ కొంతమంది కిరాణా షాపు నిర్వాహకులు ఆ ముసుగులో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు.పోలీసు వారు పలుమార్లు దాడులు నిర్వహించినా, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినా కొంతమంది తీరు మారటం లేదు.వైన్స్ షాపు నిర్వాహకులు సైతం గుట్టుచప్పుడు కాకుండా గొలుసు దుకాణాలకు మద్యం సరఫరా చేస్తున్నారు.

అధికారుల చూపు అంతంత మాత్రమే

మండల వ్యాప్తంగా ఉన్న పలు షాపుల నిర్వాహకులు అధికరేట్లకు అమ్మకాలు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని పలు గ్రామాల బాధిత ప్రజలు చర్చించుకుంటున్నారు.షాపు నిర్వాహకులను అడిగితే తమతో గొడవలకు దిగుతున్నారని గత్యంతరం లేని పరిస్థితుల్లో కొనవల్సి వస్తుందని పేర్కొంటున్నారు.నాసిరకం,అధిక ధరలకు వస్తువులను అమ్ముతున్న షాపులపై, అదేవిధంగా బెల్ట్ షాప్ నిర్వహిహకులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట



ఈనెల 25న వలిగొండ పట్టణ కేంద్రంలోని నిర్వహించనున్న జిల్లాస్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహాంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆ పార్టీ మండల కార్యాలయంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు.త్వరలో రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించడం కోసం పార్టీ శ్రేణులు నిర్విరామంగా పనిచేయాలన్నారు.నిరంతరం ప్రజలకు, కార్మిక, కర్షకులకు అందుబాటులో ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సూచించారు. స్థానికఎన్నికలు నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడంతో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసి, పాలన అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు.ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలందరికీ రాజకీయాలకతీతంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కులగణనను వెంటనే పూర్తి చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బలుగూరి అంజయ్య, బోయినిఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నగేష్ పాల్గొన్నారు.

సాగునీటి కోసం విడతలవారీ ప్రణాళికలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవ తెలంగాణ-సూర్యాపేటరూరల్



ఎస్ఆర్ఎస్‌పి పరిధిలోని వ్యవసాయ భూములకు విడతల వారీగా సాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట మండల పరిధిలోని దాస్ తండా వద్ద ఉన్న ఎస్ఆర్ఎస్‌పి డిబియమ్-71ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిధిలోనీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎక్కడెక్కడ సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడతారో ఆ ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ, సాగు నీరు సరఫరా చేయాలని సూచించారు.మొదటి మూడురోజులు ఆత్మకూరు, సూర్యాపేట,చివ్వేంల మండలాలకు అలాగే తదుపరి మూడు రోజులు మోతే, పెన్ పహాడ్, నడిగూడెం, మునగాల మండలాల పరిధిలోని భూములకి సాగు నీరు అందించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. డిబియమ్ -22 ద్వారా మోతె మండలానికి సాగు నీరు సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల సిఈ రమేష్ బాబు, యస్ఈశివధర్మతేజ, ఈఈ శ్రీనివాసరావు, డిఈ రమేష్, ఎఈలు ఉదయ్, లింగయ్య, పాండు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన కంచర్ల వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కట్టెల లింగస్వామికి ప్రమాదవశాత్తు కాలు తీసివేయడంతో బుధవారం బోయగుబ్బ మాజీ సర్పంచ్ కంచర్ల వెంకట్ రెడ్డి ఆయనను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. ఇదే గ్రామానికి చెందిన రూపని వెంకన్న ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు రుద్రారపు శ్రీను, లక్ష్మణ్ ,దేశపాక శ్రవణ్ ,చుక్క గణేష్ ,దానయ్య, ఈశ్వరయ్య కృష్ణ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేపూరి బాబూరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిగా వారి కుటుంబ సభ్యులకు పెద్దకాపర్తి గ్రామనికి చెందిన మర్రి గోపాల్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మర్రి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బాబురావు కుటుంబానికి దాతలు ముందుకొచ్చి ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని కోరారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్: ఎమ్మెల్యే



నవతెలంగాణ-తుంగతుర్తి

గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ ఒక గొప్ప సంఘసంస్కర్త అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవంలో పాల్గొని ప్రసంగించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవాలాల్ తన పాటలు రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించిన మహనీయుడని అన్నారు. ఆయన ఇతర కులాలకు ఆదర్శమూర్తిగా నిలిచాడని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన బోధించిన బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, నూతనకల్లు సొసైటీ చైర్మన్ జయసుధ, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, బంజారాల నియోజకవర్గ గౌరవాధ్యక్షులు ధరావత్ జమిలాల్, గుగులోతు కాల్ రామ్,సేవాలాల్ అధ్యక్షులు సోమ్లా నాయక్, ఉపాధ్యక్షులు గుగులోతు రాజారామ్, ప్రధాన కార్యదర్శి శ్రీను, సహాయ కార్యదర్శి కృష్ణ నాయక్, నాగు నాయక్ పాల్గొన్నారు.

'ప్రజాసమస్యలు పట్టని సీఎం'

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పీఠంపై ఉన్న శ్రద్ధ తెలంగాణ ప్రజలపై లేదని అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడికుమార్ అన్నారు. బుధవారం, యాదగిరిగుట్ట మండలం మల్లాపురం ఆరు గ్యారంటీల అమలుకై 20వ తేదీన జరిగే సీపీఐఎంఎల్ న్యూడేమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమన్ని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ 20న నిర్వహించనున్న మహాప్రదర్శన బహిరంగసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ నాయకులు కర్రె పాండరి, మండల నాయకులు మోటే అంజయ్య, నాయకులు కారింగుల జహంగీర్, కళ్లెం బాలనర్సయ్య కళ్లెం శ్రీను, దాయి ఎల్లయ్య, మంగలయ్య, ఆరే రాజు, సిక భిక్షపతి, ఒగ్గు శివ, స్వామి, నరేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు

నవతెలంగాణ-మోతె

మండల కేంద్రంలో మండల పరిషత్ ఆవరణలో బుధవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారుల ముగ్గు పోశారు. ఇల్లు లేని పేదలు ఇంటి స్థలం ఉన్నవారు ఈ నమూనాతో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రజల అవగాహనార్థం ఐదు, లక్షలతో కట్టుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఏఈ జే ఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకానికి కలెక్టర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి బంగారు విమానగోపురం మహాకుంభాభిషేకం సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ హనుమంతరావును యాదగిరిగుట్ట ఆలయ ఏఈ భాస్కర్‌రావు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఆహ్వానం అందజేశారు.

'సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నిక చెల్లదు'

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 16న సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించి, రిటర్నింగ్ అధికారి ప్రకటించిన విధంగా కొత్త ఆఫీస్ బేరర్లు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు వార్తా పత్రికల ద్వారా తెలుసుకున్నామని అట్టి ఎన్నిక చెల్లదని జిల్లా కబడ్డీ అసోసియేట్ అడహక్ కమిటి చైర్మెన్ భూలోకరావు ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట కబడ్డీ జిల్లా అసోసియేషన్ తెలంగాణ కోసం కబడ్డీ అసోసియేషన్ ఏర్పాటు చేసిన అడహక్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న మండల కో-ఆపరేటివ్ జూనియర్ కళాశాల, కోదాడలో ఎటువంటి జనరల్ బాడీ మీటింగ్ ఎన్నికలను నిర్వహించలేదని తెలిపారు. కబడ్డీ క్రీడాకారులకు ఎటువంటి సమాచారం లేకుండా ఏర్పాటు చేసిన సూర్యాపేట కబడ్డీ నూతన కమిటినీ రద్దు చేయటం పట్ల సూర్యాపేట జిల్లా కబడ్డీ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, వీరన్న, రమేష్, బాగ్దాద్, లింగారెడ్డి, సీనియర్ క్రీడాకారులు శివనాథ్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు రామచందర్ గౌడ్, వెంకట్ గౌడ్, మస్తాన్, రవీందర్ రెడ్డి, రౌతుగోపి గోవిందు, లాల్ మదార్, మురళి, అలీ, మొహమ్మద్, కీర్తి వీరబాబు, వెంకటేశ్వరరావు చిరంజీవి, గన్నా లక్ష్మినారాయణ, లింగన్న మోర్తాల నాగిరెడ్డి, మోహన్‌రెడ్డి, సీతారాంరెడ్డి, వెంకట్రెడ్డి, విజయ్, బెల్లంకొండ వీరయ్య, లక్ష్మీనారాయణ, రామలక్ష్మీపురం కోటి, ఆదిరెడ్డి , తిప్పిరిశెట్టి శ్రీనివాసరావు రామిశెట్టి మురళి ఎస్కే వలిలు హర్షం ప్రకటించారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-నాగర్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రిగా శివతేజ ,ఎమ్మెల్యేగా వికాస్, కలెక్టర్‌గా నవీన్, జాయింట్ కలెక్టర్‌గా భూమిక, డీఈఓగా గౌరవ్ ,ఎంఈఓగా భరద్వాజ్ , హెచ్ఎంగా నిత్యశ్రీ, పిడిగా అరుణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ఉపాధ్యాయులు జెస్సికా,సహదేవి ,ప్రసన్న ,నిర్మల, వనజ, చైతన్య ,హనుమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీటిఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



రానున్న వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సూచించారు. బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో మంచి నీటి సరఫరాపై మిషన్ భగీరథ ఎస్ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మంచి నీటి సరఫరా పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లడుతూ జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత ఏడాది జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని. ఈ ఏడాది కూడా వేసవి సీజన్ ముగిసేంత వరకు అదే స్ఫూర్తితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. తాగునీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీధర ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలలో ఉన్న చేతి పంపులు, సింగల్ ఫేస్ మోటర్లు, త్రీఫేస్ మోటర్లు, ఓపెన్ వెల్స్ అన్నీ పనిచేసేలా చూసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రెటరీలకు, ఎంపీలకు ఉందన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారం వారం క్రమం తప్పకుండా మండలాల్లో పర్యటిస్తూ పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ మండలాల వారిగా ఎంపీడీఓ, ఎంపీఓ, మున్సిపల్ కమిషనర్లు ,ఏఈ లను గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సమీక్షించారు. నీటి సమస్య రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఫిబ్రవరి1న యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామని, అందుకు అనుగుణంగా పని చేయాలన్నారు.అవసరమైన చోట కొన్ని బోర్లు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ లలిత, జెడ్పీ సీఈఓ శోభారాణి,మిషన్ భగీరథ ఎస్ఈ కృష్ణయ్య, ఈఈ కరుణాకరన్,ఈఈ లక్ష్మీనారాయణ, డీపీవో సునంధ, డీఈలు,డీఎల్‌పీఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

దళితులకు అన్యాయం చేస్తే మరో భూపోరాటం తప్పదు



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల

దళితులకు, బహుజనులకు అన్యాయం చేస్తే మరో భూపోరాటం తప్పదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. ఫత్తెపురం గ్రామంలో దళితులకు బహుజనులకు గత 70 సంవత్సరాల క్రితం నాటి సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా ఇండ్ల స్థలాల కోసం పేదల సేద్యం కొరకు దానం చేసిన భూమిని తిరిగి బలవంతంగా తీసుకోవాలని చూడడం సరికాదన్నారు. బుధవారం పత్తేపురం గ్రామంలోని సర్వేనెంబర్ 258, 249 లో నిర్మించిన ఇండ్లను తిరిగి పరిశీలించి మాట్లాడారు. ఈ రెండు సర్వే నెంబర్లలో దళితులకు 150 మంది ఇండ్లు నిర్మించి 70 సంవత్సరాలు అవుతుందని గత ప్రభుత్వాలు అనగా 1986 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వంలో 70 ఇండ్లు నిర్మించారని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను 80 నిర్మించి ఇచ్చారని అప్పటినుండి ఇప్పటివరకు వారు నివాసం ఉంటూ గ్రామపంచాయతీ రికార్డులలో దళితులు, బహుజనులు ఇంటి పనులు కడుతున్నారని, కరెంటు మీటర్లు ఉన్నాయని అన్నారు. 258 సర్వేనెంబర్ లో 18 ఎకరాల 14 గుంటల భూమి, 249 సర్వే నెంబర్‌లో రెండు ఎకరాల భూమి ఫత్తేపురం గ్రామ వాసి అయిన ధార కేశవరావు మనమరాలు ప్రమీలమ్మ సంజీవమ్మ అందరూ కలిసి సుమారు 27 ఎకరాల భూమిని నిరుపేద దళితులకు బహుజనలకు ఇళ్ల స్థలాలకు, సాగుభూములకు దానం చేశారన్నారు. అప్పుడు దానం చేసిన భూమిని నేడు ఆయన కుమారుడు రాధాకృష్ణ దళిత బహుజనులకు నోటీసులు ఇప్పించడం సరైన చర్య కాదన్నారు. వెంటనే ఈ చర్యలను మానుకోవాలని కోరారు. భూములను సందర్శించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు, మండల నాయకులు మచ్చ సోమయ్య, ఆరే వెంకటయ్య, అల్వాల శ్రీధర్ మడుపు దేవయ్య, సిరికొండ శ్రీను, బొమ్మ కంటి సైదులు, ఆరే వెంకయ్య ,మచ్చ బిక్షం, కొప్పుల మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, కళావతి, సత్యం, మత్సభాగ్యమ్మ పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు కృషి చేసిన ఛత్రపతి

- యువజన నాయకులు వల్లంల సంతోష్ యాదవ్

నవతెలంగాణ-మర్రిగూడ

సమ సమాజ స్థాపనకు కృషి చేసిన బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ అని మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన యువజన నాయకులు,సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు.బుధవారం యరగండ్లపల్లి గ్రామంలో సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.హైందవ ధర్మాన్ని కాపాడుతూ పేద ప్రజలకు ఏం కావాలో ఆలోచించిన మహనీయుడని కొనియాడారు. శివాజీ పరిపాలనలో స్త్రీలకు గౌరవం దక్కిందని మాతృమూర్తి అంటే ఆయనకు ఎనలేని భక్తి అన్నారు.ఈ కార్యక్రమంలో యువకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నాగర్జునసాగర్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ హీరే కార్ రమేష్ అధ్యక్షతన ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆరెకటిక సంఘం నాయకులు హీరే కార్ ఈశ్వర్ ,రవి ,రాము రాజు, బి .లక్ష్మణ్ ,బి .మహేష్, కే .జయరాం డి .నరసింగరావు, హెచ్ .సందీప్ ,అశోక్, మ్యాబాయి ,లలిత బాయి ,అరుణబాయి నిర్మల శారద, సునీత అంబిక, అరుణ ,దీపిక ,శ్రీజ శిరీష రాంబాయి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని శివాజీ యువదల్ ఆధ్వర్యంలో స్థానిక రహదారులపై శివాజీ శోభ యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రామ్మూర్తి శివాజీ జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏ టి కృష్ణ , సభ్యులు శేఖర్‌యాదవ్, భూతరాజ్ భరత్‌కుమార్, అంజియాదవ్, గోపి, అంజన్, మల్లేష్‌యాదవ్, మురళి, చారి, హరీష్ ,నాని, మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ అటవీ ప్రాంతంలో మంటలు

- అదుపులోకి తెచ్చిన అటవీ సిబ్బంది

నవతెలంగాణ -నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ అటవీ డివిజన్ పరిధిలోని సాగర్ ఫారెస్ట్ బీట్ పరిధిలో బుధవారం రాత్రి మంటలు చెలరేగాయి. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ కొత్త బ్రిడ్జి నుండి జమ్మన్న కోట తండాకు వెళ్లే రహదారి సమీపంలో అటవీ ప్రాంతంలో అనుకోకుండా మంటలు చెలరేగాయి. ఈ ప్రాంతమంతా గడ్డి ఎండిపోయి ఉండడంతో రెండు కిలోమీటర్ల మేర మంటలు వేగంగా వ్యాపించడంతో అటవీ శాఖ సిబ్బందికి




స్థానికులు సమాచారం ఇచ్చారు. నాగార్జునసాగర్ అటవీ డివిజన్ సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకొని సుమారు గంటన్నర సేపు శ్రమించి మంటలను ఆర్పి వేశారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎండిన గడ్డి కాలీ బూడిదైందని ప్రమాదం పెద్దగా జరగలేదన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కావాలని మంటలు పెడుతున్నారని వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూపులు

- జిల్లాలో రెండున్నర లక్షల మంది ఆశావహులు
- గ్రామసభల జాబితాలో గందరగోళం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సొంతింటి కల నెరవేర్చుకోవాలని పేదలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత కలిగిన పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వటానికి ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను ఏర్పాటు చేసింది. గ్రామ కమిటీలు ఉత్సవ విగ్రహాల మాదిరిగా మారాయి. ఇటీవల ప్రభుత్వం ఇండ్ల కోసం దరఖాస్తులు కోరడంతో జిల్లాలో 23 మండలాల్లో రెండున్నర లక్షల మంది పేదవారు దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లులేని నిరుపేదలను ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంపిక చేయాల్సి ఉంది. కానీ గతంలో ఇందిరమ్మ ఇల్లు పొందిన వారు కొంత మంది కూడా ఉన్నారని, ఆస్తి ఉన్నవారు కూడా ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు చేయడంతో వారు కూడా జాబితాలో చేరినట్లు పలువురు ఆరోపించారు. దీంతో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని ప్రకటించింది. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగానే 45 రోజుల



వ్యవధిలో నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. దీనివల్ల అనేకమంది లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఆర్థిక స్తోమత లేని పేదవారు 45 రోజుల వ్యవధిలో నిర్మాణ పనులు చేపట్టడం ఎలా సాధ్యమో ప్రభుత్వానికి తెలియాలి. ప్రభుత్వం ఇందిరమ్మ మంజూరిపై స్పష్టత ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. అర్హులైన వారికి మాత్రమే ఇల్లు మంజూరు అయ్యేవిధంగా చూడాలంటున్నారు.

పైలట్ ప్రాజెక్టుతో నష్టపోయే ప్రమాదం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల మంజూరు విషయంలో గత నెల 26వ తేదీన ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి నాలుగు పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. అధికారులు ఏ ప్రాతిపదికన పైలట్ ప్రాజెక్టులో లబ్ధిదారులను ఎంపిక చేస్తారో తెలియని పరిస్థితి గ్రామంలో ఎన్ని ఇండ్లు ఇస్తారో తెలవదు. దీనితో మండలంలోని ఇతర గ్రామాల్లో ఉన్న అర్హత కలిగిన లబ్ధిదారులు ఇండ్ల మంజూరి కోసం మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కోసం పర్యవేక్షణ కోసం ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సరియైన విధి విధానాలను రూపొందించలేదు. ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేయడంతో రాజకీయ జోక్యంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడినట్లు సమాచారం రాజకీయాలకతీతంగా గ్రామాల్లో నిరుపేదలైన వారికి మాత్రమే ఇండ్లు మంజూరు చేసే విధంగా గ్రామ కమిటీలకు విధి విధానాలను రూపొందించి ప్రభుత్వం ఇచ్చినట్లయితేనే న్యాయం జరిగే అవకాశం ఉంటుంది లేనట్లయితే గ్రామ కమిటీలు ఏ రాజకీయ పార్టీకి సంబంధించినవిగా ఉంటాయో ఆ పార్టీ వారికే ఎక్కువ లాభం జరిగే అవకాశం ఉంటుంది. అసలైన పేదవారు నష్టపోయే ప్రమాదం ఉంది.